ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 13, ఆగస్టు 2025 16 పేజీలు



2వ పేజీలో...

## వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి

**- కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:
డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్‌లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా అందించడానికి తక్షణ చర్యలు

# రాబోయే 72 గంటలు..
# అప్రమత్తంగా ఉండాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించాలి
- ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదు
- సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:
రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూం కు చేరేలా చూడాలని, ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించి, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

2 లో..








2 లో..

# భద్రాద్రి దేవస్థానంకు..
# ఐఎస్ఓ గుర్తింపు

- మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా సర్టిఫికెట్ బహూకరణ
- ఈవో రమాదేవి కృషికి ఫలితం దక్కిందని రామభక్తుల కితాబు



భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు ఐఎస్‌వో (ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్)

- అనుమతులు లేని నిర్మాణాలకు అండగా...
- తూతూ మంత్రంగానే నోటీసులు
- నోటీసులు ఇచ్చిన తర్వాతే ముమ్మరంగా నిర్మాణాలు
- చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లిలో ఆగని అక్రమ కట్టడాలు
- అనుమతులు లేకపోయినా బహుళ అంతస్తులు



2వ పేజీలో...

విద్యానగర్ కాలనీలో అక్రమంగా జరుగుతున్న నిర్మాణం

# అధికారులే సూత్రధారులు

చుంచుపల్లి, ప్రభాతవార్త:
"వడ్డించే వాడు మనోడు అయితే చివరి బంతిలో కూర్చున్నా కానీ మనకు కావాల్సిన అన్ని ఐటమ్స్ దొరుకుతాయని" అనే సామెతను అధికారులు నిజం చేస్తున్నారని చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి... అడ్డుకోండి మహాప్రభో అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నా... పత్రికల్లో కథనాలు వస్తున్నా కానీ... అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చాం... నిర్మాణాలు ఆపేశారంటూ చెప్పడం... అసలు అక్కడ నిర్మాణ పనులు జరగట్లేదని కొట్టిపడేయడం వెనుక అసలు ఆంతర్యమేమిటో ఇప్పుడు అర్థమవుతోందని పలువురు చర్చించుకుంటున్నారు.. పనిదినాల్లో నిర్మాణాలు ఆపివేసి సెలవు దినాల్లో ముమ్మరంగా పనులు చేయడం వెనుక ఎవరి హస్తం ఉందో అని అనుకుంటున్నారు

# మావోయిస్టులకు - పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు

- ఇద్దరు జవాన్లకు గాయాలు..
- మావోయిస్టులకు భారీగా నష్టం జరిగినట్లు అంచనా

చర్ల, ప్రభాతవార్త :
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో పోలీసులు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది. 2లో...

## రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని, డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడిందని, అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలిహైదరాబాద్‌లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్‌ఎం రేడియోలలో అలర్ట్ చేయాలన్నారు. మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షం ను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి క్లౌడ్ బర్స్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలని, పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలని, ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలిసాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలన్నారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలిమీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలిరాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావదదని సూచించారు.

**– అధికారులు కార్య స్థానంలో అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రాణల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అని సూచించారు. అధికారులు సెలవులు రద్దు చేసుకొని కారేస్థానంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించ రాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టులకు - పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆగస్టు 11 (సోమవారం)న మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం అందడంతో సైనికులను సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ తరుణంలో మంగళవారం ఉదయం సైనికులు అడవికి చేరుకున్నప్పుడు, నక్సలైట్లు కాల్పులు సాగుతోంది. రెండు వైపుల నుండి జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు గాయపడగా వారిని హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌కు తరలించారు. ప్రస్తుతం ఇద్దరు సైనికుల పరిస్థితి ప్రమాదకరంగా లేదని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సంఘటన గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరగగా... రెండు వైపుల నుండి అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయని పోలీసు అధికారులు తెలిపారు. నక్సలైట్లు కూడా నష్టపోయే అవకాశం ఉందని అంచనా వస్తున్నారు.

## వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**





తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల వసతి కోసం జరుగుతున్న సివిల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూనివర్సిటీలో విద్యనభ్యసించేందుకు సుదూర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ గదులు, శానిటేషన్, తాగునీరు, భోజనశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూల వాతావరణం నెలకొల్పడమే కాకుండా, వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా, యూనివర్సిటీ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా విస్తృతగా ప్లాంటేషన్ చేపట్టాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్‌లో యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఇది ఒక ఉత్తమ విద్యా వాతావరణం అందించేలాగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంకు ఐఎస్‌వో గుర్తింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

గుర్తింపు లభించింది. ఇటీవల భద్రాచలం పర్యటించిన ఐఎస్‌వో బృందం.. 19001 ప్రమాణ స్థాయిలో నిర్వహణ, అదేవిధంగా 22000 ఆహార భద్రత నిర్వహణ స్థాయి పాటించే విధానంకు సంతృప్తి చెందిన ఐఎస్‌వో బృందం సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ తరుణంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు ఐఎస్‌వో డైరెక్టర్ శివయ్య సర్టిఫికేట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు రామభక్తులు మాట్లాడుతూ ... దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి నిబద్ధతతోనే ఇది సాధ్యమైందని కితాబునిచ్చారు. ఆమె కృషికి తగిన గుర్తింపు లభించిందని అభివర్ణించారు.

## అధికారులే సూత్రధారులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కదా... అసలు సూత్రధారులు అధికారులే అని చెప్పక తప్పదం లేదు. ఎందుకంటే అధికారులు నోటీసులు ఇచ్చినా కానీ నిర్మాణ పనులు ఆగకుండా మరింత వేగంగా జరుగుతున్నాయంటే సదరు యజమానులకు అధికారులు ఏ మేరకు అభయమిచ్చారో.. యజమానులు అధికారులకు ఎంత ముడుపులు ఇచ్చుకున్నారో ఇట్టే అర్థమవుతోందని ప్రజలు చెప్తున్నారు.

**– అనుమతులు లేని నిర్మాణాలకు అండగా...**

జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పాటు ఇటీవల కొత్తగూడెం కార్పోరేషన్‌గా ఏర్పాటు కావడంతో ఇక నిర్మాణ పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని చెప్పక తప్పడం లేదు. అధికారుల అనుమతులు లేకపోయినా కానీ బహుళ అంతస్తుల నిర్మాణాలు శరవేగంగా నిర్మిస్తున్నారు. అది కూడా మారుమూలలో ఉంటే ఏమో అనుకోవచ్చు కానీ ప్రధాన రహదారి పక్కనే నిర్మాణాలు చేయడంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు తెలియకుండా చిన్న షెడ్డు నిర్మాణం చేసినా కానీ వెంటనే వచ్చి అడ్డుపడే అధికారులు ఏకంగా బహుళ అంతస్తులు, జీ ప్లస్ 2 అంతస్తులు, మరోవైపు ఫంక్షన్ హాల్‌ను కట్టేస్తున్నా కానీ అధికారులు



నోరు మెదపడం లేదు. ఇదేమిటని అడిగితే ఐదారుసార్లు నోటీసులు ఇచ్చామని అధికారులు చెప్పి ఊరుకోవడం వెనుక ఆంతర్యమేమిటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**– నోటీసులు ఇచ్చిన తర్వాతే ముమ్మరంగా నిర్మాణాలు...**

ఇన్ని రోజులు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న నిర్మాణాల గురించి ప్రజలు చర్చించుకొని అధికారులకు చెప్తున్నా కానీ అధికారులు పట్టించుకోకుండా నిర్మాణ దారులకు వత్తాసు పలుకుతున్నారని అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే అధికారులు నోటీసులు ఇచ్చి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయవద్దు... వెంటనే నిర్మాణాలు ఆపివేయాలని చెప్పిన తర్వాత నుంచి మరింత వేగంగా నిర్మాణాల జరుగుతున్నాయి. నోటీసులు ఇచ్చిన సమయంలో జీ ప్లస్ వన్ ఫ్లోర్ నిర్మాణం చేసిన వారు నోటీసులు ఇచ్చిన తర్వాత రెండో అంతస్తు నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నారు. దీన్ని బట్టి అధికారులకు, సదరు నిర్మాణ దారులకు మంచి సఖ్యత ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చినా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నా కానీ అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**– చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లిలో ఆగని అక్రమ కట్టడాలు...**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంను ఆనుకొని ఉన్న చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. అధికారుల అనుమతులు తీసుకొని నిర్మాణాలు జరిపితే వారు అనుకున్న విధంగా, వారు ప్లాన్ చేసుకున్ను విధంగా నిర్మించుకునే వీలు ఉండదు. అయితే సదరు నిర్మాణ దారులు అధికారులకు ముడుపులు చెల్లించుకొని అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు జరుపుకుంటున్నారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో, లక్ష్మీదేవిపల్లి మండలంలో అక్రమ నిర్మాణాలకు అధికారులే సూత్రధారులుగా ఉండి నిర్మాణాలకు మౌఖిక ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, నోటీసులు ఇచ్చినా కానీ నిర్మాణ పనులు ఆపని వారిపై చర్యలు తీసుకోవాలని, ఇందుకు కారకులైన వారు ఎవరైనా సరే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

### ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు నాగరాజు దేవర, మారగాని వెంకట్



*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త :*

ఈనెల 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర, జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ కోరారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో గల శ్రీనివాస రెడ్డి ఫంక్షన్ హాల్ లో మల్లెల వీరన్న అధ్యక్షతన ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగరాజు దేవర, మారగాని వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జిల్లా, రాష్ట్ర అసోసియేషన్ లు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం ఎంతో పాటు పడుతున్నాయన్నారు. ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చే చేరాలని కోరారు. అనంతరం ఎన్నికైన ఖమ్మం రూరల్ మండలం కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఖమ్మం రూరల్ మండలం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు, కొండపర్తి రఘురాం ప్రసాద్, గౌరవ సలహాదారులుగా ఆరెంపుల రామమూర్తి, బోయిన సంగయ్య, అధ్యక్షులుగా మల్లెల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా తొర్రికొండ రవి, కోశాధికారిగా ఎస్కె గౌస్ మియా, ఉపాధ్యక్షులు యు శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా డి లక్ష్మణ్, ఏ రాజా, మీడియా కోఆర్డినేటర్ గా బచ్చలకూరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా నునావత్ రవి, బి సాయి, బి సురేష్, సిహెచ్ మధు, వంశీ, గోపి, నరేష్, రూరల్ సభ్యులు వేణు గోపి మహేష్ ఎన్నికయ్యారు. మండల అసోసియేషన్ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన మల్లెల వీరన్న మాట్లాడుతూ మండలంలో అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సభ్యులందరినీ కలుపుకొని అసోసియేషన్ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు సీనియర్ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతిరావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి కేస్ బాబా, జిల్లా మాజీ గౌరవ సలహాదారులు ఉస్మాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెంపుల మస్తాన్, లాస్య అంజి, శివ, రూరల్ మండలం సభ్యులు సాయి వకీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా మంత్రి పొంగులేటి

*తిరుమలాయపాలెం, ఆగస్టు 12(ప్రభాత వార్త)*



నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండి ప్రోలు, తెట్టెలపాడు, గోపాయిగూడెం, జింకలగూడెం, జల్లెపల్లి, హైదర్ సాయిపేట, సుబ్లేడు, హస్నాబాద్, లక్ష్మీదేవి పల్లి, రఘునాధపాలెం, కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బచ్చోడు, బీరోలు, తాళ్ళచెరువు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి నివాసాలను మంగళవారం సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని శ్రీనన్న అండగా ఉంటారని బాధితులకు భరోసా కల్పించారు.పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాలేరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధి రెండు కళ్లుగా మంత్రి పొంగులేటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.ప్రజల కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడంలో మంత్రి పొంగులేటికి సాటి ఎవరు లేరని శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టీ.సీ బెల్లం.శ్రీను, మాజీ ఎంపీపీలు బోడ. మంగీలాల్ నాయక్,కొప్పుల.అశోక్,మాజీ ఎంపీటీసీలు గుగ్గిళ్ల.అంబేద్కర్,గోళ్ల.రేణుక లింగయ్య మాజీ సర్పంచ్ వీరన్న,నాయకులు ఉన్నం.రాజశేఖర్, బత్తుల.వెంకట నారాయణ, మందుల.రాజీవ్, యస్.ఉపేందర్, ఓర.వెంకటేశ్వర్లు, చీమ.లక్ష్మయ్య,జడల నగేష్,యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు.సురేష్ నాయక్, ు పాల్గొన్నారు.

## బాణాపురం గ్రామంలో విషాదఛాయలు - వేరు వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

*ముదిగొండ ప్రభాతవార్త.*



బాణాపురం గ్రామంలో మంగళవారం నాడు విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకే రోజున రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో దుఃఖ వాతావరణాన్ని నెలకొల్పింది.మొదటి ఘటనలో, గ్రామానికి చెందిన వట్టికూటి శాంతమ్మ (62) అనే మహిళ గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యులు వెంటనే వైద్యులను సంప్రదించినా, అప్పటికే ఆమెను కాపాడలేకపోయారు. ఈ అకాల మరణం కుటుంబ సభ్యులను, విషాదంలో ముంచేసింది.రెండవ ఘటనలో, మరో వ్యక్తి తుపాకుల నరేష్ గడ్డి మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది,ఒకే రోజు ఇద్దరి మృతిచెందటంతో గ్రామం మొత్తం దిగ్భ్రాంతి చెందింది.

## పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య

*పెనుబల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త*



గ్రంగదేవిపాడు గ్రామంలో విషాదం నెలకొంది. పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన దంతనపల్లి నాగరాజు (25) మంగళవారం మధ్యాహ్న సమయంలో పురుగు మందు తాగి ఇంటి నుండి తన మిత్రుడుకి ఫోన్ ద్వారా పురుగు మందు తాగి చనిపోతున్నాను అని తెలపడంతో వెంటనే నాగరాజు ఇంటికి వెళ్ళగా వాంతులు చేసుకుంటున్న నాగరాజుని ద్విచక్ర వాహనంపై పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలిస్తుండగా నాగరాజు మార్గమధ్యంలో మృతి చెందాడు. నాగరాజు పెట్రోల్ బంక్లో పనిచేస్తుంటాడు. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియరాలేదు. ప్రేమ వ్యవహారం అయి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

*అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 12(ప్రభాతవార్త):*



ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని అన్నపురెడ్డిపల్లి పోలీస్లు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్ర ప్రాంతం నుండి సరైనా అనుమతి పత్రాలు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను తెలంగాణలోని సత్తుపల్లి,విఎం బంజర్ మీదుగా చంద్రుగొండ వైపు అక్రమంగా రవాణా చేస్తున్న లారీని.అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపెన గ్రామ సమీపంలో ప్రధాన రహదారి బ్రిడ్జి వద్ద మంగళవారం తనిఖీ నిర్వహించి.లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామన్నారు.ఇసుకను తెలంగాణలో అధిక ధరలకు విక్రయించేందుకు... ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి.ఇసుక అక్రమ రవాణాకు కొందరు వ్యాపారులు పాల్పడుతున్నారని. ఎస్సై చంద్రశేఖర్ తెలియజేశారు.లారీ డ్రైవర్ స్వర్గం పాపారావును విచారించి.లారీ ఓనర్ సాలె రాణి. లారీ డ్రైవర్ ఇరువురి పై కేసు నమోదు చేశామన్నారు.

## పురుగుల మందు సేవించి మహిళ మృతి

*అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 12(ప్రభాతవార్త):*



అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన చింతల అప్పమ్మ (49). అన్నపురెడ్డిపల్లి గ్రామంలో పురుగుల మందు సేవించి. మృతి చెందిందని.అప్పమ్మ సోదరుడు గౌర వెంకటేశ్వరరావు తెలియజేశాడు.మృతురాలి భర్త గతంలోనే మరణించడని. కుమారుడు విజయకుమార్ ఉన్నాడన్నారు.అప్పమ్మ మృతిని తెలుసుకున్న గ్రామస్తులు పలువురు శ్రద్ధాంజలి తెలియజేశారు. అప్పమ్మ మరణంకు కారణం తెలియరాలేదు.




## గంజాయి కేసులో నిందితులకి 20 సంవత్సరాలు జైలు శిక్ష

*ఖమ్మం లీగల్ ప్రభాతవార్త*

హైదరాబాద్ కు చెందిన నాయిక్ మల్లేష్(21), వై. రవితేజ (20) లకు గంజాయి కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు నిందితులకు, రెండు లక్షల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయాధికారి కె.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 27.04.2021 రోజునిందితులు భద్రచలం దగ్గర మోతుగూడెం లో అక్రమ గంజాయిని కొనుగోలు చేసికారులో హైదరాబాద్ కు బయులదేరినారు. వారు మార్గమధ్యలో వి. వి. పాలేం దగ్గర వారి కారును అతివేగంగా నడుపుతూ ఎదురు గా వచ్చే ఫాసింజర్ ఆటోను వేగంగా ఢీ కొట్టడం వలన, ఆటో లో ఉన్న ఇద్దరు ఫాసింజర్ లు మరణించారు. నిందితులు కారు లో ఇరుక్కు ని పోగా పోలీస్ వారు వచ్చి ఆ కారును జేసిబి సహాయంతో పగలగొట్టి నిందితుల దగ్గర ఉన్న 100 పాకేట్ల గంజాయి ని పట్టుకున్నారు. నిందితుల పైన ఖమ్మం రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేశారు. అట్టి కేసును దర్యాప్తుచేసి కోర్టు లో చార్జీషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. శంకర్, వాదించగా జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదించగా లైజనింగ్ అధికారి శ్రీకాంత్,,కోర్టు కానిస్టేబుల్ రవికిషోర్, సాంబశివరావు, హోంగార్డు యం.డి ఆయ్యూబ్ లు సహకరించారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూజిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ మంగళవారం తీర్పుచెప్పారు.వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనితిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్ఎంపిడాక్టర్గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08నదురదపాడు నుండి ఫోన్ వచ్చిందని, పేషెంట్ వైద్యం చేయడానికివెళుతున్నానని తనకు వరుసకు కోడ్కలెన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడనితాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేనువచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాతకూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికలరామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి మందులు కొనడానికి భద్రాచలంవెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్చేయగా నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావుజీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందనే వార్తవాట్సాప్ గ్రూప్లో రావడంతో నా కుమారుడు విజయబాలు హైదరాబాద్ నుండివాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండాఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియనివ్యక్తులు కుడి భుజం నుండి పదున్కైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులుఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేటసబ్ఇన్స్పెక్టర్ బి రాజేష్ కుమార్కు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకున్నారు. తదుపరి దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలంతుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ అట్టి హత్య చేశాడని, అప్పటిఇన్స్పెక్టర్ బి బాలకృష్ణ కోర్టులో ఛార్జ్షీట్ దాఖలు చేశారు. కోర్టులో22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న తదుపరి షేక్నజీర్పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000/ జరిమానావిధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ను పబ్లిక్ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేటసబ్ఇన్స్పెక్టర్ వై రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య, లైజన్ఆఫీసర్ ఎన్ వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి నాగేశ్వరరావు లుసహకరించారు.

## రైతు బీమా దరఖాస్తు చేయుటకు నేడే చివరి రోజు

*కామేపల్లి,ఆగస్టు 12 ప్రభాత వార్త :*

కామేపల్లి మండ పరిధిలోని ఆరు క్లస్టర్ రైతు వేదికలలో జూన్ 5, 2025 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చినా రైతుల నుండి రైతు బీమా పథకం కొరకు దరఖాస్తులను స్వీకరిం చి ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి మంగళవారం తెలిపారు.రైతు బీమా పథకం కొరకు బుధవారమే రైతులు దరఖాస్తు చేయుటకు చివరి రోజు అన్నారు.రైతులు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారు లను కలిసి దరఖాస్తు చేసుకో వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి. శ్రీకన్య,బి.జగదీశ్వర్, బి. భాస్కర్, జి.దీపక్ రెడ్డి,జి.ఉష, ఏ.రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు విస్తృతంగా పర్యటించారు. ఈ తరుణంలో వీరభద్రారం, నడికుడి, సుబ్బారావు పేట, గ్రామాలలో తాలిపేరు కాలువలో తూటికడలు, గుర్రపు డెక్క మొక్కలు, పూడిక పనులను పరిశీలించి, ఇరిగేషన్ అధికారులు డీఈ, ఏఈ, జేఈలను, పూడిక పనులను సత్వరమే పూర్తి చేసి, రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పూడిక పనులకు బడ్జెట్ సరిపడకపోతే, జిల్లా మంత్రులతో మాట్లాడి నిధులు తీసుకొస్తానని ఆయన అన్నారు. కాలువ పూడిక పనులు పరిశీలించి వస్తుండగా రైతులు పొలాలలో వరి నాట్లు వేస్తుండగా నాటు వేసే కూలీలతో పాటు ఎమ్మెల్యే కూడా వరి నాటు వేశారు. అనంతరం వీరభద్రారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్నం భోజనం బాగుంటుందా, ఉపాధ్యాయులు మంచిగా బోధన చేస్తున్నారా అని విద్యార్థులను ఆరా తీశారు. అన్ని బాగానే ఉన్నాయని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాస రావు( అబ్బు లు), దుమ్ముగూడెం మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి( సత్యాలు) డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు( శివాజీ), వర్ష చిన్నారావు, తెల్లం రామకృష్ణ, నడికుడి మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు, మండల నాయకులు కెల్లా శేఖర్, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్ పొడియం సుబ్బారావు, లంకా శివ, కొండపల్లి నరేంద్ర, పాయం వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్ పాషా, గజ్జల ముత్యాలరావు, బెర్రి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# చర్లలోని గ్రంధాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయంను మంగళవారం గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధాలయంలోని పుస్తకాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకుడు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు భువనగిరికి చెందిన చింతల వెంకటేశ్వరరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి మంగళ వారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారు అంటే తమకు తమ కుటుంబానికి ఎంతో నమ్మకమని, అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు ఆలయ కమిటీ సభ్యులు, ఉప్పాడ ప్రసాదరెడ్డి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పోలింగ్ బూత్‌లు

**-ఇంచార్జ్ తహసిల్దార్ డీ.వెంకటేశ్వర్లు**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ బూత్‌లు పెరిగాయని భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో 179 పోలింగ్ బూత్‌లు ఉండగా అదనంగా 12 బూత్‌లు పెరిగాయని తెలిపారు. 1200ల మంది ఓటర్లకు ఒక పోలింగ్‌ను కేటాయిస్తూ ఈ పోలింగ్ బూత్‌ల పెంపు కార్యక్రమం జరిగిందని, వాజేడులో 27 పోలింగ్ బూత్‌లు ఉండగా అదనంగా 2 బూత్‌లు పెంచడం జరిగిందని, చర్లలో 36 ఉండగా మరో రెండు బూత్‌లు పెరిగాయని, దుమ్ముగూడెంలో 40 బూత్‌లు ఉండగా మరో ఐదు బూత్‌లు పెంచామని, భద్రాచలంలో 44 బూత్‌లు ఉండగా అదనంగా మరో మూడు పోలింగ్ బూత్‌లు పెంచడం జరిగిందని, ఇప్పుడు భద్రాచలంలో 47 పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు వివరించారు. సమావేశంలో గిర్దావర్ నరసింహారావు, పలువురు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా పెరిగిన ఆర్టీసీ ఆదాయం

**-ఉద్యోగులకు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసిన డీఎం తిరుపతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్సులను తిప్పి డిపోనకు మంచి ఆదాయం సంపాదించినందుకు గాను భద్రాచలం డిపో నందు ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో డిపో మేనేజర్ తిరుపతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం తిరుపతి మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీన రూ.33లక్షల, 9వ తేదీన రూ.42లక్షలు, 10వ తేదీన రూ.29లక్షల ఆదాయం సమకూరిందని వివరించారు. ఉద్యోగులు ఇదే స్పూర్తితో డిపోను లాభాల బాటలో నడిపించాలని సూచించారు. అనంతరం ఉద్యోగులకు మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.



# ఇండియా కూటమి ఎంపీల అరెస్టు పట్ల ఖండన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు ఇండియా కూటమి ఎంపీల అక్రమ అరెస్ట్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవామంగళవారం ఒక ప్రకటనలో ద్వారా ఖండించారు. పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటుగా ఇండియా కూటమి నేతలను అక్రమ అరెస్టును కనుబుద్ది దేవా తీవ్రంగా ఖండించారు. ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్‌సభలో ప్రశ్నించినప్పటికీ అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి ఎంపీలతో కలిసి మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఈసీ కార్యాలయానికి వెళ్తుండగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వారిని అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీకి భారతదేశ ప్రజలు అండగా ఉన్నారని, ఈ అరెస్ట్‌లతో బీజేపీ పతనం మొదలయిందని జోష్యం చెప్పారు.




# ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141, 212 బెటాలియన్‌ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కూనవరం రోడ్డులోని సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ క్యాంపు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా పట్టణ శివారులోని ఎటపాకలో గల 212 బెటాలియన్ క్యాంపుకు చేరుకుని అక్కడి నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా బ్రిడ్జి సెంటర్ వద్దకు చేరుకుంది. ద్విచక్రవాహనాలు, సీఆర్‌పీఎఫ్‌కు సంబంధించిన భారీ వాహనాలకు జాతీయ జెండాలను అమర్చి, భారత్ మాతాకు జై అని నినదిస్తూ ర్యాలీని సాగించారు. అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ రితీష్ ఠాకూర్, 212 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ దీపక్‌కుమార్ శ్రీవాస్తవ్‌లు మాట్లాడుతూ ... దేశభక్తి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు, ఎస్సైలు జీ.స్వప్న, సతీష్, రామకృష్ణ, శ్యామ్‌ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు, పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాకలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బాణోతు హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గుగ్లోత్ రాంబాబు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో హుస్సేన్ నాయక్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ మాట్లాడారు. ముందుగా సారపాక గాంధీనగర్‌లో ఉన్న మేరామయాడి సమేత సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుగులోత్ రాంబాబునాయక్ మాట్లాడుతూ ... భవిష్యత్తులో గిరిజన జాతిని, సంస్కృతి సాంప్రదాయలను విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతోందని, అలాగే గిరిజనాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నమనే పాలకులు గిరిజనుల మధ్య వైశమ్యాలు సృష్టించి గిరిజన అభివృద్ధిని ఆదిలోనే తుంచి వేసిందని చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ జీ.ఓ.నెంబర్ 3ను కొట్టివేయడమేనని అన్నారు. మరోఉదాహరణ ఇటీవల భద్రాచలంలో జరిగిన ప్రపంచ గిరిజన దినోత్సవంలో కేవలం ఒక సామాజిక వర్గానికే ఆహ్వానించడం, లంబాడీను దూరం పెట్టడమే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, పాలకులు గిరిజనుల మధ్య సోదరాభావంతో మెలిగే విధంగా కృషి చేయాలని, సేవాలాల్ సేన ప్రతీ విషయాను గమనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా వెంకన్ననాయక్, భూక్య సురేష్‌నాయక్, తేజావత్ ప్రేమ్‌కుమార్‌నాయక్, అంగోత్ రఘునాయక్, గుగులోత్ శంకర్‌నాయక్, భూక్య వినోద్‌నాయక్, గుగులోత్ గణేష్, బాధావత్ నాగరాజునాయక్, బానోత్ రంగానాయక్, లకావత్ హరిలాల్‌నాయక్, భూక్యా కిషోర్‌నాయక్, అజ్మీరా రాంజీనాయక్, ధరావత్ రాములునాయక్, భూక్యా రాజు, భూక్య పవన్, హరికృష్ణ, ఆంబోతు హేమ్లు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం

## - ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు కొనసాగిద్దామని, భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్అని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్అన్నారు. మంగళవారం నాడు ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాడం జరిగింది. ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ హాజరయి శ్వేతా అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వాతంత్రం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల




బానిసచేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అని మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ గా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ సంజయ్ నవిత సోబిత ప్రణయ్ వంశీ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గ్రంథ పాలకులకు ఘన సన్మానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు పాల్గొని రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్, పిఎల్ఆర్ బోనస్ చెల్లించాలి...

## - ఇది బిక్ష కాదు వాళ్ళ హక్కు...

కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్కొత్తగూడెం బంగ్లాస్ ఏరియాలో ఈ రోజు కాంట్రాక్ట్ కార్మికుల పిట్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ సమావేశాన్ని కార్పొరేట్ ఏరియా సెక్రెటరీ రాకేష్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కార్యదర్శి జె.బి.సి.సి సభ్యుడు పి. మాధవ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు టి.ఎస్. పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు బి. రామ్ సింగ్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... సింగరేణి ఉత్పత్తి, లాభాలు పెరిగే ప్రతి అడుగులో వీరి చెమట చుక్కల వంతు తగిన భాగస్వామ్యం ఉంది. కాబట్టి, సింగరేణి లాభాల వాటా బోనస్ మరియు పి ఎల్ ఆర్ బోనసులు చెల్లించాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియా తరహాలో హై పవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. సింగరేణి ఉత్పత్తిలో 70 శాతం కాంట్రాక్టర్ల ద్వారా జరుగుతోంది. వేల కోట్ల లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకూ సమాన భాగస్వామ్యం ఉంది. కాబట్టి సమాన పనికి సమాన వేతనం




మరియు అన్ని రకాల బోనస్‌లు అందించడం ప్రభుత్వం, యాజమాన్యం యొక్క బాధ్యత. ఇది ఎటువంటి భిక్ష కాదు - ఇది వారి కష్టానికి తగిన న్యాయం మాత్రమే. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిపేర్లు చేసి కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి. ప్రస్తుతం కొందరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వీటిని అక్రమంగా ఆక్రమించి, కనీస అద్దె కూడా చెల్లించడం లేదు - దీనిని వెంటనే నిలిపివేయాలి.కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు సింగరేణి వైద్య సౌకర్యాలను అందించాలి. సెప్టెంబర్ 15న హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నాలో జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొంటారని అన్నారు. అన్ని కాంట్రాక్ట్ కార్మికులు ఏకతాటిపైకి వచ్చి దీన్ని విజయవంతం చేయాలి. ఈ పోరాటం ఢిల్లీ వరకు వెళ్లే దీర్ఘకాలిక ఉద్యమంగా మారవచ్చు. కార్మిక హక్కులు సాధించేంత వరకు బి.ఎం.ఎస్ విశ్రమించదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), బి. రామ్ సింగ్ (సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం), ఇంతనూరి నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), దొడ్డి నిర్మల, రాకేష్, అలాగే పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పివికే5 ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

రుద్రంపూర్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పివికే5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మంగళవారంన కొత్తగూడెం ఏరియాలోని పివికే5 ఇంక్లైన్‌లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరీ ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్, పివికే.5 ఇంక్లైన్ మాట్లాడుతూ... మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్), జి.వి. మోహన్ రావు, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్.కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి షేక్. షకీల్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై గళం విప్పాలి

రుద్రంపూర్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో మంగళవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని మాట్లాడుతూ... ఉద్యోగుల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై గళం విప్పాలన్నారు, 14వ తేదీ గురువారం రోజున జి.ఎం ఆఫీస్ నందు చేపట్టే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ల లోనీ ఉద్యోగులందరూ పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు జీదుల రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడివాడ సీతారామరాజు, ఫిట్ కార్యదర్శి చిలక రాజయ్య, గోపు కుమార స్వామి ,ఎండి సత్తార్ పాష, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, నవీన్, ఈశ్వర్, రాజేశ్వరరావు, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, పవన్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు



**కొత్తగూడెం, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**

మంగళవారం నాడు డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శుక్రవారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ముఖ్య అతిదిగా పాల్గొనే 79 వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో జాతీయ పతాకం ఎగురవేసిన అనంతరం ప్రదర్శించే సాంస్క ృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపికలను నిర్వహించారు. కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థినీ విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్క ృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు.సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం మెరుగైన ప్రదర్శనల కొరకు తగు సలహాలను సూచనలను అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు తీసుకొనవలసిన మార్పులను, చేర్పులను గురించి వివరించారు.ఈ ఎంపిక కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి.శివకేశవరావు డివై.పిఎం కే.శివ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైసర్ ఎం.సి.ఫ్రాన్సెట్, సేవ కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, స్కౌట్స్ గైడ్స్ మరియు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.




## మాటలు మార్చడం, ప్రజలను మోసగించడంలో రేవంత్ నేర్పరి

**- రైతు, ప్రజాసంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పండి**

**ములకలపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :**



మాటలు మార్చడం, ప్రజలను మోసగించడంలో సీఎం రేవంత్రెడ్డి నేర్పరి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. ములకలపల్లిలో న్యాయవాది గరికె సంపత్ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఆయన బీఆర్ఎస్ మండల నాయకుడు శెనగపాటి సీతారాములు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాటలు మారుస్తూ చెప్పిన మాటను పదే పదే చెబుతూ అదే వాస్తవం అనేలా రేవంత్ ప్రజలను మభ్యపెడుతూ ఓడ దాటాక తెడ్డు చూపట్టే రకమన్నారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, రైతుభరోసా, ప్రజలకు భరోసా అనేది లేకుండా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గిట్టుబాటు ధరల విషయంలో రైతును నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలోనే రైతులకు విత్తనాలు, ఎరువులు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందని, సొసైటీ కార్యాలయాల వద్ద రైతులు క్యూలైన్లలో నిల్చునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందన్నారు. ఆనాడు జీలుగులు 5 కేజీల ప్యాకెట్ రూ.600 ఉంటే ఇప్పుడు రూ.2600 ఉందంటే రేట్లు ఏ మేరకు పెరిగాయో అర్థమవుతుందన్నారు. కరెంటు విషయానికి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటలూ కరెంటు సరఫరా జరిగేదని, రెప్పపాటులో కూడా కరెంటు పోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు కరెంటు ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో తెలియడంలేదని, ఈ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని గుర్తుచేశారు. వ్యవసాయ రంగం పూర్తిగా కుప్పకూలిపోయే స్థితిలో ఉందని, అన్నదాతల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులపై సీఎం కుర్చీలో కూర్చున్న రేవంత్ క్కు ఏ మాత్రం అవగాహన లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రైతుల సంక్షేమానికి మరిచి వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో చేపట్టే ఏ కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక లేదని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆనాడు రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని భావించి రైతుసంక్షేమం కోసం అవిశ్రాంత కృషిచేశారన్నారు. రైతుబంధు, రైతుబీమా, అన్నదాతలకు ఏ లోటు రాకుండా చేసిన ఘనత కేసీఆర్లోనన్నారు. ప్రస్తుత మోసకారి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీకి కర్ర కాల్చి వాత పెడితేనే బుద్ధి వస్తుందన్నారు. ప్రతి అంశంలోనూ అబద్ధాలు ఆడి ఓటు రాజకీయం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఆయన దుయ్యబట్టారు. 20 నెలల కాలంలో ప్రభుత్వం 2 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలని రేగా స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్రావు, బండి కొమరయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ కార్యాలయములో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం

**కొత్తగూడెం, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం ఛాంబర్లో మంగళవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్), ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు...

1. హెడ్ ఆఫీస్ క్యాంటిన్ నందు కొత్త గ్రైండర్లు, స్టవ్లు, అవసరమైన వంట సామగ్రి కొనుగోలు చేసి, క్యాంటీన్లో సేవలను మెరుగుపరచడానికి తగినంత సంఖ్యలో కుక్ లను మరియు సిబ్బందిని నియమించాలి.
2. వెల్డర్ల కు లెదర్ షూలను సకాలం లో అందించాలి.
3. మెయిన్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలి లేదా తగ్గించాలి. ప్రస్తుత డిజైన్ కారణంగా ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఇబ్బందులు మరియు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.
4. కార్పొరేట్ భవనంలోని వాష్రూమ్లలో పరిశుభ్రత మరియు గోప్యతను మెరుగుపరచడానికి కార్పొరేట్ భవనంలోని వాష్రూమ్లలో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, గాజు షీల్డ్లను ఏర్పాటు చేయాలి.
5. క్రీడాకారులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి క్రీడా పరికరాలను అందజేయలేదు కనుక క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందించాలి.
6. కార్పొరేట్ ఉద్యోగులకు పీరియాడికల్ ఎగ్జామినేషన్లు ఇప్పటికే ఉన్న నిబంధనలకు అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం సకాలంలో నిర్వహించాలి.
7. కొత్తగూడెంలోని సిఈఆర్ క్లబ్లో చెక్క పటిల్ కోర్టును నిర్మించాలి.
8. ఎస్ అండ్ పిసి పోస్టింగ్ ప్లేస్ లలో టేబుల్, కుర్చీ మరియు తగిన టాయిలెట్లను ఏర్పాటు చేయాలి. ఇంకా, ఎస్ పిసి సిబ్బందికి యూనిఫాంలను ఆలస్యం చేయకుండా సకాలంలో అందించాలి.
9. మెయిన్ వర్క్ షాప్ వెల్డింగ్, అసెంబ్లింగ్ సెక్షన్ షెడ్ల పైకప్పు పూర్తిగా దెబ్బతిని మరియు వర్షాకాలంలో నీటి లీకేజ్ అవుతుంది కావున పైకప్పుమార్చాలి మరియు దానిని ఎలివేట్ చేయాలి. పార్కింగ్ షెడ్కు ఫ్లోరింగ్ చేయాలి.
10. రిఫెరల్ కేసులలో 24 గంటల నిరీక్షణ వ్యవధిని తీసివేసి ఫిట్నెస్ ఫర్ డ్యూటీ (నీగి) క్లియరెన్స్ తర్వాత అదే రోజు ఉద్యోగులను విధులకు అనుమతించాలి.

ఈ పది అంశాలపై సుదీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం(పర్సనల్), ఐఆర్ పిఎం కవిత నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ బి. రాజ గోపాల్, ఎస్ఈ(సేఫ్టీ) నరేందర్, అడిషనల్ మేనేజర్(సిపిపి) మిన్హెజుద్దీన్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఈఈ(సివిల్) క్రాంతి, ఐఎన్టియూసి బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్.మహేష్ కుమార్, కార్పొరేట్ ప్రతినిధులు లలితలక్ష్మీ, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## షీటీమ్పై అవగాహన సదస్సు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ రోహిత్రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టంపై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీటీమ్, ఏహెచ్టీయూ పోలీస్ భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియజేయడం జరిగింది. షీ టీం, ఏహెచ్టీయూ సీఐ రాము మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్ పోర్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని, మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విధంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నెం 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ టీచర్స్, షీ టీమ్ ఆసి నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిక్కుల, గంటా

**ములకలపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షునిగా చిక్కుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గంటా శ్రీనివాసరావు, మండల కోశాధికారిగా రుక్మధరావు, గౌరవ అధ్యక్షురాలిగా కారంపూడి సాయిరత్న, ఉపాధ్యక్షులుగా వెంకన్న, పోక్కిలి నరేష్, గుగులోతు శంకర్, సహాయ కార్యదర్శులుగా కారం రాజ్కుమార్, కుంజా రాజు, వగెల దారయ్య, మండల కమిటీ సభ్యులుగా పద్దం రమేష్, చనగాని శంకర్, కొర్రి వీరాస్వామి, వెలకం రాఘవులు, చాప వెంకటేష్, కణితి చిట్టిబాబు, గడ్డం నాగరాజు, సాగర్, కొండ్రు అనిల్లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.



## పద్మశ్రీ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి జాతీయ గ్రంథాలయ దినోత్సవం

**బోనకల్, ప్రభాతవార్త:**

రంగనాథన్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ అధ్యక్షతన గ్రంథాలయ దినోత్సవం ఘనంగా జరిగింది. మొదటిగా ప్రిన్సిపాల్ నళిని ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాలు ఎలా ఉపయోగించుకోవాలో గ్రంథాలయాలు ఉపయోగాలను విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల గ్రంథ పాలకుడు అనుముల మోహన్ మాట్లాడుతూ రంగనాథన్ షీయన్ లో 1892 అతి సాధారణ మధ్యతరి కుటుంబంలో జన్మించి బిఎ ఆనర్స్ మరియు మద్రాస్ విశ్వవిద్యాలయంలో పీజీ మ్యాస్ ను కంప్లీట్ చేసి ఇంగ్లాండ్లో లైబ్రరీ సైన్స్ చదివారు తన జీవితకాలంలో ప్రొఫెసర్ గా పని చేస్తూనే గ్రంథాలయ అభివృద్ధికి మరియు గ్రంథా పాలకుల అభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి ఎస్. ఆర్. రంగనాథన్ సెప్టెంబర్ 27 1972లో మరణించారు. తనసేవలను కొనియాడినారు . మరియు గ్రంథాలయాల కృషి గాను భారత ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాన్ని ఇచ్చింది . 100 రూపాయల తపాలా బిళ్ళను కూడా ప్రచురించింది. తన యొక్క సేవలను మరియు విశిష్టతను



గురించితెలిపినారు. విద్యార్థులకు గ్రంథ పాలకులు మోహన్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంతోటి తిరుపతి రావు, ఇతర అధ్యాపకులు లక్ష్మీకాంతం, పద్మావతి, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ . ఆఫీసు సిబ్బంది యుడీసీ మదర్ సాహెబ్, జస్వంత్, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.






## వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

**బోనకల్, ప్రభాతవార్త :**




మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సాగుచేస్తున్న పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం బోనకల్ గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయిల్ ఇంజన్లతో పోలంలోని వర్షపు నీటిని బయటకు తీస్తున్న రైతులతో మాట్లాడి పంట నష్ట అంచనాను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పత్తి, వరి పంటలు అకాల వర్షంతో నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయాలని అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు సకాలంలో వచ్చి వ్యవసాయానికిఅనువుగా ఉందని సంతోషించే లోపే, అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, టిఆర్ఎస్ మండల నాయకులు యార్లగడ్డ రమేష్, రైతులు మరీదు నాగేశ్వరరావు, మంద రాము తదితరులున్నారు.

## మెగా హెల్త్ క్యాంపు విజయవంతానికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**

హైదరాబాద్ కేర్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలోని కేసీవోపీ క్లబ్లో ఆదివారం జరిగిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆర్గనైజర్ మునీంద్రరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఈ కార్యక్రమం



ఇంత పెద్ద విజయవంతం అవడానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడంతో పాటు ఇందుకు ఐఎంఏ ప్రతినిధులు, పోలీసులు, మీడియా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.

## జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్లో మంచినీటి సమస్య పరిష్కరించండి

**-గ్రామపంచాయతీ ఈవోకు సిపిఎం వినతి**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారు ఎల్.బి.జి.నగర్ కాలనీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈ.వో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించడం జరిగింది. వినతి పత్రం స్వీకరించిన ఈ.వో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ .. గత పది నెలలుగా జగదీష్ కాలనీ శివారు ఎల్.బి.జి.నగర్ లో మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. గత పది నెలల క్రితం గ్రామపంచాయతీ డిపార్ట్మెంట్ వారు డ్రైనేజీ నిర్మాణం సందర్భంగా మంచినీరు పైపులను తొలగించారని నాటి నుండి నేటి వరకు స్కీము వాటర్, మిషన్ భగీరథ గోదావరి నీళ్ల రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మించిన డ్రైనేజీ పై పెద్ద సైజు బిల్లలు వేశారని దానికి సమానంగా సి సి రోడ్డు పోస్తామని చెప్పి నేటికీ పోయకపోవడంతో అంబులెన్సులు, ఆటోలు రాక ఇబ్బంది పడుతున్నారని తక్షణం సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబోజీ రత్నం,పార్టీ సభ్యులు బయ్యని సౌభాగ్యం, స్థానికులు మారెళ్ళ అనసూర్య, బయ్యర్ల వెంకటరమణ, ఝాన్సీ, ఏనిక శిరీష, కాటిబోయిన భవాని, ఏనిక రాణి, బి.రమణ, చంద్రమ్మ,తిరుపతమ్మ, జానకి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ మండలం ప్రైవేట్ ఎలక్ట్రీషన్ నూతన కమిటీ ఎన్నిక

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల తేజ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ నూతన కమిటీని మంగళవారం ఏర్పాటు చేయటం జరిగింది ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అజిద్ షరీఫ్, తల్లాడ మండలం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వైరా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ గారపాటి అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు మండలంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ లు పాల్గొని నూతనంగా అధ్యక్షులను, ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులను,సహాయ కార్యదర్శి, కోశాధికారి ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కరివేద కనకారావు, ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా మేడిపల్లి వీర బ్రహ్మాచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు ఎలక్ట్రీషన్ కి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా తమ పనులు చేసుకుంటామని ప్రతి ఒక్క సభ్యుడికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ పాల్గొన్నారు.



## కనీస వేతనాలు ఇవ్వాలని లేబర్ ఆఫీసర్కు సిఐటియు వినతి

**భద్రాచలంక్రైం,ఆగస్టు 12, ప్రభాతవార్త :**

కనీస వేతనం అమలు చేయాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బందికి ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ స్థానిక లేబర్ ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ జానీ మియా గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ ... కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికుల సమస్యలను వినతి పత్రం



ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది నాయకురాలు యు రమ, ఎలక్ట్రికల్ యూనియన్ బాధ్యులు అన్నం లక్ష్మీనారాయణ, మమత, సరిత, రమేష్, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శాఖ గ్రంథాలయంలో భద్రాద్రికొత్తగూడెం సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మంగళవారం సందర్శించారు. ముందుగా భారతదేశ గ్రంథాలయం పితామహుడు అయిన ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ ... జాతీయ గ్రంథాలయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు -12న భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తారని, భారతదేశ గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకులు ఎస్కె జాని, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి




- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



కొత్తగూడెం, ఆగస్టు 12 – ప్రభాతవార్త: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సమావేశంలో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మీ, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మీ, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

## -గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి

భద్రాచలం, ప్రభాతవార్త : విధులలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,గిరిజనుల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి అన్నారు. మంగళవారం భద్రాచలంలోని జిసిసి కార్యాలయం, మరియు జిసిసిలో స్టాక్ నిల్వచేసే గోదాములను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జిసిసి కార్యాలయం అనేది పక్షపాతం లేకుండా పని చేయాలని, ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై చేశారు అనే విషయంలో అధికారులు స్పష్టంగా ఉండాలని, రికార్డులన్నీ చాలా కరెక్ట్ గా మెయింటెనెన్స్ చేయాలని అన్నారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం కానీ, జిసిసికి వచ్చి ఇటువంటి ఆదాయ వనరులలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సహకార సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు ఏది అడిగిన మరియు అవసరమైన నిధులు కేటాయిస్తున్నారని, జిసిసి లో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు, జిసిసి బలోపేతానికి మీరందరూ కృషిచేసి పూర్వ వైభవం తీసుకురావాలని, భద్రాచలం పెట్రోల్ బంకు త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నిస్తానని, జిసిసి పరిధిలో ఖాళీ స్థలాల్లో కాంప్లెక్స్ కట్టిస్తే వీటి ద్వారా జిసిసికి ఆదాయం సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, జిసిసిలో 35 సంవత్సరాల నుండి సేల్స్ మెన్ గా పనిచేయుచున్నవారికి త్వరలో ప్రమోషన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. జిసిసి ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు సంబంధిత మంత్రివర్యులను సంప్రదించి ఇప్పించడానికి ప్రయత్నిస్తానని,జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందించే వాటిని వారికి అందించాలని, గిరిజనులకు అందించే విషయంలో గానీ పనిచేసే విషయంలో గాని అలసత్వం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం జిసిసి కార్యాలయంలోని రికార్డులన్నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ జయరాజ్, జిసిసి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిన్ని రామారావుకు కూరగాయల రిటైల్ మార్కెట్ నాయకులు ఘన నివాళి

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 12 ప్రభాతవార్త : వార్త పేపర్ సీనియర్ జర్నలిస్టు పిన్ని సత్యనారాయణ అన్న రైతు బిడ్డ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పిన్ని రామారావు సోమవారం గుండె నొప్పితో మృతి చెందారు ఈ సందర్భంగా ఖమ్మం కూరగాయల రిటైల్ మార్కెట్ సంఘం నాయకులు మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూరగాయల రిటైల్ మార్కెట్ అధ్యక్షులు ఎస్ కె పజిల్ పాల నాగేశ్వరరావు అంజి జానీ రామారావు పార్థ దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిన్ని రామారావు రైతుబిడ్డగానే కాకుండా చిన్నతనం నుంచి మార్కెట్లో కూరగాయల వ్యాపారం కొనసాగించారని, ఈ సందర్భంగా తన అధ్యక్ష పదవి పొందటంలో ఆయన చేసిన సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు .



# అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 12 – ప్రభాతవార్త: మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు, కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని సెర్ప్ ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.అందులో భాగంగా 60 ఏళ్ల పైబడిన వృద్ధ మహిళలతో 10-15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5-15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15-18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10-15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో డిఆర్‌డిఓ విద్యా చందనగ, అధనపు డిఆర్‌డిఓ నీలేష్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, ఎల్‌డీఎం రామిరెడ్డి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి అనిల్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, ఏంఎస్ ఓబీలు పాల్గొన్నారు.






# ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అధికంగా ఉన్న 237 పాఠశాలల్లో టీచర్ల కొరత రాకుండా చర్యలు**

**- యూ.డి.ఐ.ఎస్.సి పోర్టల్‌లో పాఠశాల వివరాలను అప్ డేట్ చేయాలి**

**- పాఠశాలలో బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి**

**- విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్.లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యా శాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237 పాఠశాలల్లో 56 వేల 300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని, సాంక్షన్ పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులను పీఎంశ్రీ ఫీల్డ్ విజిట్ క్రింద స్పెస్ స్టేషన్ తీసుకొని వెళ్ళేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఒక రోజు బ్యాగ్ లెస్ డే గా పెట్టాలని, ఆ రోజు పిల్లలతో గ్రూప్ డిస్కషన్, డిబేట్, క్రీడలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భాదితులకు భరోసాగా సఖి కేంద్రాలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- మహిళల రక్షణకు మరింత చేరువుగా సఖి వన్ స్టాప్ సెంటర్లు**

**- అన్యాయానికి గురైనా మహిళలకు తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ 181 నెంబర్**

**- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని సఖి కేంద్రం, షీ టీమ్, భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఆగస్టు12, ప్రభాతవార్త:**

సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహిళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అన్యాయానికి గురైనా మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. అరుణ, కో ఆర్డీనేటర్ జి. రాజకుమారి, లీగల్ కౌన్సిలర్ ఇ. అంజని, టి. శ్రావణి, కె. సరిత, యం. సుమలత, యం. పుష్పలత, యన్. నవీన్ కుమార్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.




# ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) సంతాపం

**- అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాలి**

**ఖమ్మం ఆగస్టు 12, ప్రభాతవార్త :**



ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో మరణించిన జర్నలిస్టుల కు టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఘనంగా నివాలులు అర్పించారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం రాత్రి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష దాడులను అలాగే ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ ఖండ వల్ల పాలస్తీనాలోని పసిపిల్లలు సైతం మరణిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి దాడులను ఇజ్రాయిలు నిలుపుదల చేయడం లేదు. పాలస్తీనాను అక్రమించుకోవాలనే యుద్ధ కాంక్షతో యుద్ధం చేస్తోందని వారు విమర్శించారు. ఇజ్రాయిల్ బాంబు దాడుల్లో హాస్పిటల్,పాఠశాలలు ధ్వంసమయ్యాయి. అక్కడి ప్రజానీకానికి తిండి కాదు కదా..త్రాగేందుకు మంచినీళ్ల కూడా దొరకడం లేదు. ఈ వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు కవరేజ్ చేస్తూ జర్నలిస్టులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వార్తల కవరేజ్ చేస్తున్నారు. వాస్తవాలు ప్రపంచానికి తెలియజేస్తున్నారనే ఆగ్రహంతో పాలస్తీనా లోని జర్నలిస్టుల శిభిరంపై ఇజ్రాయిల్ బాంబులతో దాడి చేయడంతో ఇప్పటి వరకు 200 ల మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు ఇజ్రాయిల్ సైన్యం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ జర్నలిస్టులు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టివి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు వెంకటకృష్ణ, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:** కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రవీణ్ కుమార్ భద్రాద్రి జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించిన జడ్జి వసంత్ పాటిల్ ప్రమాదాల నివారణ, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన పలు అంశాలపై ఎస్సై ప్రవీణ్ కుమార్ తో చర్చించారు.



# రక్తదాన శిబిరం

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 12:

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్టు, అశ్వాపురం మండల యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో స్థానిక ఎస్ కెటి ఫంక్షన్ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది గర్భిణీ స్త్రీలు తల సేమియా సికిల్ సెల్ అనేమియా వ్యాధితో బాధపడుతున్న ఎంతోమందికి సరైన సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్నారని గర్భిణీ స్త్రీలు చిన్నారులు కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించటం ఒక రక్తదానంతోటే సాధ్యమని అన్నారు ఈ రక్తదాన శిబిరంలో 20 మంది యువకులు రక్తదానం చేశారని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను ఆదుకోవాలని కోరారు అడగగానే స్పందించి రక్తదానం చేసిన రక్తదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాన చిగురుంకు సహకరించిన సున్నం నరేష్ సున్నం సారయ్యను శాలువాతో సన్మానించారు . ఇప్పటికి పదుల సంఖ్యలో రక్తదానం చేసి పలువురిని ఆదుకున్న గద్దల రామకృష్ణ, కానరబాద సందీప్ లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ శ్రీను,పాషా ట్రస్ట్ నిర్వాహకులు బి సాయికుమార్ ,సాయి,పవన్ పాత్రికేయులు మహేష్ సత్యం, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

పినపాక ప్రభాతవార్త, ఆగస్టు 12:





రాష్ట్రంలో పేదల సంక్షేమం,అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని దానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ది పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా పాఠశాల, వైద్యశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని తోగ్గూడెం, పినపాక,బోటిగూడెంఉప్పాక గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన 52 లక్షల రూపాయల సి సి రోడ్లను ఆయన ప్రారంభించారు. తోగూడెం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు విద్యాబోధన నైపుణ్యంతో క్రమశిక్షణతో అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన రోగులకు అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు దుర్గాభవాని, మధులను వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ టి సి సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న 41 సైకిళ్లను ఐటీసీ యాజమాన్యం చెంగల్ రావు తో కలిసి గిరిజన విద్యార్థులకు స్వయంగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య,విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వంట షెడ్,ప్రహరికి నిధులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలను వివరించారు. మంజూరు అయినా ఇందిరమ్మ ఇళ్లను త్వరతాగతిలో పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు విడతలవారీగా మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇల్లులను సైతం పూర్తిచేసి పేదలకు అందజెస్తామని వాటికి సైతం నిధులు మంజూరు చేసినట్లుగా తెలియజేశారు. అధికారులు పనులలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గొంది గోపాలకృష్ణ , ఎంపీడీవో సునీల్ శర్మ,పంచాయతీరాజ్ డివో నాయక్,పిఆర్ ఏఈ వంశీ కరెంట్ ఏఈ వేణుగోపాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొరసా ఆనంద్,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ లు నాగేశ్వరరావు , తోలేం కళ్యాణి , కొర్స కృష్ణం రాజు, కాంగ్రెస్ నాయకులు మద్దేల సమ్మయ్య , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి,సాంబ, బుల్లి రెడ్డి,గట్టయ్య , రాజేష్, వెంకటేశ్వర్లు , మధుసూదన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ చందర్ రావు , మండల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు నిఘా కెమోరాలు ఏర్పాటు చేసుకోవాలి

**- సెక్యూరిటీ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :



సింగరేణి, బీటీపీఎస్, హెచ్‌డబ్ల్యూపీ(ఎం) సంస్థలతో పాటు ఉద్యోగులు నివాసం ఉండే కాలనీల్లో అత్యాధునిక సీసీ కెమోరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో బీటీపీఎస్, ఎస్‌సీసీఎల్, హెవీవాటర్ ప్లాంట్ సెక్యూరిటీ అధికారులు, ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే సెక్యూరిటీ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సంస్థల ఆస్తులను రక్షించి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనుమానితుల కదలికలను పసిగట్టాలన్నారు. ఏ ఉద్యోగమైన ఇష్టంతో చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. అన్ని రకాల నిఘా కెమోరాలను నిరంతరం సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. రాత్రి సమయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తతో ఉంటే ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, అశ్వాపురం సీఐలు పాటి నాగబాబు, అశోక్‌రెడ్డి, సింగరేణి, బీటీపీఎస్, హెచ్‌డబ్ల్యూపీ(ఎం) సంస్థల సెక్యూరిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**-ఈ నెల 21న శాంతి ర్యాలీ**

**- మణుగూరు మండల అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 ః



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని ఈ నెల 21న మణుగూరు మండల అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కోరారు మంగళవారం స్థానిక స్నేహ గార్డెన్స్ ఫంక్షన్‌హాలులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుషంగా దాడులుచేస్తూ మారణహోమాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఎంతోమందిని విచక్షణారహితంగా చంపుతూ ప్రజలకు ఆహారం, మందులు అందకుండా చేసి అమానుషంగా ప్రవర్తిస్తుందని ఇది ఎంతో దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. ప్రతిఒక్కరు ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. ఈనెల 21న మణుగూరు పటణంలో నిర్వహించే శాంతి ర్యాలీలో విద్యార్థులు, యువత, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, శాంతి కాముల పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.మధుసూదన్‌రెడ్డి, కూచిపూడి బాబు, కుంటా లక్ష్మణ్, జక్కుల రాజబాబు, సత్రపల్లి సాంబశివరావు, వై. పూర్ణచందర్‌రావు, చంద్రం, కల్యాణ్‌బాబు, సీరాజ్‌పాషా, రఫీ, రంజిత్, ఆవుల నర్సింహారావు, గద్దం వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, కరీముల్లా, బొల్లం రాజు, సర్వర్, రామకోటీ, సురేష్, అమీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి షాపును వార్డ్ ఆఫీసర్లు సందర్శించి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించాలి

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 12 ప్రభాతవార్త:




వార్డు ఆఫీసర్లకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో వ్యాపార ప్రతిష్టానాలను సందర్శించి ట్రేడ్ లైసెన్స్ రిన్యువల్ కార్యక్రమాన్ని చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అభిషేకగస్త్య వార్డు ఆఫీసర్లకు సూచించారు. గడువు ముగిసిన ట్రేడ్ లైసెన్స్ ఉన్న వ్యాపార యజమానుల నుండి వెంటనే పునరుద్ధరణ చేయించడంతో పాటు, ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ యజమానులతో కొత్త ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నగరంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి వ్యాపారి చట్టబద్ధంగా ట్రేడ్ లైసెన్స్ పొందడం తప్పనిసరి అని నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

ఇల్లందు, ఆగస్టు 12, ప్రభాతవార్త:

ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం 59 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్నది అన్నారు. మండలంలో 42 మందికి, పట్టణంలో 17 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించామన్నారు. ప్రజలు అనారోగ్య కారణంగా ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు అయ్యే ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వం అందిస్తున్నది అన్నారు. రాబోయే కాలంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా సంక్షేమ పథకాలను ఆపేది లేదన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వానికి రానున్న కాలంలో అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు,



మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మడుగు సాంబమూర్తి, సూర్యం, సదానందం, తాటి భిక్షం, మూతి కృష్ణ, ప్రసన్న, కృష్ణ ప్రసాద్, బండి ఆనంద్ తదితరులు ఉన్నారు.

# హామీలు అమలుకై ముఖ్యమంత్రికి మాస్ లైన్ వినతి..

ఇల్లందు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, ఏడవ గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పూర్తిగా అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేతలు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు ప్రతి ఏడాది ఇస్తామన్న 12,000 రూపాయలు ఇవ్వాలని, ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు, మానుకోట ప్రాంతాలకు అనుసంధానం చేయాలని తదితర 27 డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందించారు. కాగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈనెల చివరి వారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని



పార్టీలను పిలిచి సీతారామ ప్రాజెక్టు పనుల పై మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోట్ల రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకులు కేజీ. రామచందర్, కె.రంగారెడ్డి, కే.రమ ఉన్నారు.

# మధ్య దళారుల ప్రమేయం లేకుండా అటవీ ఫలాలలు విక్రయించేలా కృషి చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి

పాల్వంచ టౌన్, ఆగస్టు 12 – ప్రభాతవార్త:



అడవులలో గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా జీసీసీ డిఆర్ డిపోలకే అందించే విధంగా జిసిసి సిబ్బంది కృషిచేసి వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తే జిసిసి డిఆర్ డిపోలన్నీ లాభాల బాటలో నడుస్తాయని తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. మంగళవారం నాడు పాల్వంచలోని జిసిసి కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌తో కలిసి జిసిసి మేనేజర్లు మరియు ఉద్యోగులు, జిసిసి హెల్పర్ల పనితీరుపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీ ద్వారా నడపబడుతున్న పెట్రోల్ పంపులు మరియు డిఆర్ డిపోలు సక్రమంగా నడిచేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, అడవులలో దొరికే ఇప్పపువ్వు, ఇప్పబద్దలు సీజన్ ఉన్నప్పుడే ముమ్మరంగా సేకరించాలని, జిసిసి ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో కమర్షియల్ గా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెటింగ్ సౌకర్యం విరివిగా ఉన్న పాల్వంచలో ఇటువంటి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా అడవిలో సేకరించే ప్రతి



అటవీ ఫలాలు ఇటువంటి కాంప్లెక్స్లో అమ్మకాలు జరుపుకుంటే జిసిసిలు లాభాల బాటలో నడుస్తాయని, ఉద్యోగులకు కూడా వేతనాల పరంగా ఇబ్బందులు ఉండవని అన్నారు.

అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ... జీసిసి పరిధిలో నడుస్తున్న డి ఆర్ డిపోలు చాలావరకు మరమ్మత్తులు చేయవలసి ఉన్నాయని, ఇక్కడ పెట్రోల్ పంపు నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కానీ ఎన్ఓసి ప్రతిపాదనలు రాకపోవడం వలన నిర్మాణం ఆగిపోయిందని, ఇప్పపువ్వు మరియు ఇప్పబద్దల ద్వారా రా మెటీరియల్ అనగా ఇప్ప నూనె తయారు చేయడానికి ఎవరైనా గిరిజనులు ముందుకు వస్తే ఐటీడీఏ ద్వారా నూనె తీసే యంత్రాలు అందించడానికి సహకరిస్తామని, డి ఆర్ డిపోలు మరియు పెట్రోల్ పంపు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన జీసీసీ చైర్మన్ కు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ జయరాజ్, రాము, నరసింహారావు, కార్యాలయం ఉద్యోగులు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యేచే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి

తల్లాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త:



తల్లాడ మండలంలో 132 మందికి రూ. 32 లక్షలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేయనున్నారు. ముందుగా రంగం బంజర్‌లో ఇంటింటికి వెళ్ళి చెక్కులు ఇవ్వడం ద్వారా కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపడం కోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మండల నాయకులు తెలిపారు. మండల వ్యాప్తంగా 132 మందికి చెక్కులు మంజూరు కాగా ప్రతి ఇంటికి వెళ్ళి చెక్కులు పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించవచ్చనే లక్ష్యంతో ఆమె ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని మండల నాయకులు ప్రభాతవార్తకు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా ఇంటింటికి వెళ్ళి ఇవ్వాలని ఎమ్మెల్యే నిర్ణయించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు కూడా హాజరు కానున్నారు.

# ఆవులను తరలిస్తున్న వ్యాన్ పట్టివేత

## - ముగ్గురిపై కేసు నమోదు

తల్లాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త:



అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఆవులను తల్లాడ ఎస్సై వెంకట కృష్ణ స్టేషన్‌కు తరలించారు. సత్తుపల్లి వైపు నుండి హైద్రాబాద్‌కు ఆవులను వ్యాన్‌లో తరలిస్తుండగా పోలీస్‌లు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదు ఆవులు, నాలుగు దూడలను తరలిస్తుండగా హైద్రాబాద్‌కు చెందిన దేవరపు శివ, బత్తుల గోవింద్‌తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఓసి బాధిత రైతులకు న్యాయం చేయాలి: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి విస్తరణ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసిన తర్వాతనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం వ్యవసాయ భూములను కొత్తగూడెం ఆర్డిఓ, ఏరియా జియం, తహసీల్దార్ లతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు జెకె 5 ఓసి విస్తరణ ప్రాజెక్ట్ లో తిలక్ నగర్ గ్రామపంచాయితీలోని పాత పూసపల్లి శివారులో ఉన్న వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులకు భూమికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించని లేనిపక్షంలో భూములను సింగరేణికి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. 24 ఎకరాల్లో 16 మంది రైతులు కొన్ని ఏండ్ల నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆర్డిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు, ఇల్లందు జియం వీసం కృష్ణయ్య, తహసీల్దార్ కోట రవికుమార్, అఖిల పక్షం కమిటీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం..

ఇల్లందుటౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:



ఏఐఎస్ఎఫ్ 90వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు షాహీద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమ్మగాని హరీష్ లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1932 ఆగస్టు 12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ ఆనాడు స్వతంత్ర పోరాటంతో మొదలుకొని చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అను నినాదంతో ముందుకు వెళుతున్నది అన్నారు. విద్యారంగ సమస్యల పట్ల 89 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. భారతదేశ మొట్టమొదటి విద్యార్థి సంఘం అయినా అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ పోరాటంలో సైతం కదం తొక్కిందని, భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు నాంది పలుకుతామన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్యలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంఘంలో పనిచేసిన ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో మరింతగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సాయి, సాగర్, అన్వేష్, సంధ్య, పావని, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులంలో ఇన్స్పైర్,ఇగ్నైట్ కార్యక్రమం

**విద్యార్థుల భవిష్యత్‌కోసమే ఇన్స్పైర్ & :ఎమ్మెల్యే**

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలోఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఇన్స్పైర్, ఇగ్నైట్కార్యక్రమం నిర్వహించారు. కాగా



ఈ కార్యక్రమానికి భద్రాచలం ఐటిడిఎ పిఓరాహుల్, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యార్థుల చదువులపట్ల ఆసక్తి పెంపొందించేందుకు భవిష్యత్తు పట్ల స్పష్టమైన




దిశా నిర్దేశంచూపించేందుకు ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమ లక్ష ్యమన్నారు. విద్యఅనేది కేవలం పాఠ్యపుస్తకాల వరకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించేందుకు మనసులో అగ్ని వెలిగించాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారంచుట్టానని పేర్కొన్నారు. హైదరాబాదు నుండి ప్రత్యేకమైన మోటివేషన్‌స్పీకర్లను ఆహ్వానించి ఈరోజు మద్దికొండతో పాటు ఇక్కడ ఈ కార్యక్రమంనిర్వహించడం జరిగిందన్నారు. ఇన్స్పైర్ మైండ్స్, ఇగ్నైటింగ్ సోల్స్ సభ్యులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, లక్ష ్యసాధన, భవిష్యత్తు ప్రణాళికవంటి అంశాలపై చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకారంఅందించిన సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యేజారె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో పిఓ,ఎమ్మెల్యేలు మొక్క నాటారు. అదే విధంగా విద్యార్థులతో కలిసి



మద్యాహ్నభోజనంచేశారు. ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్స్ క్రెజెపాల్, రంజిత్,సుధాకర్, రామ్, శ్రవణ్, అయ్యప్ప, సురేంద్ర, నవీన్, ఖాసీం, మండలవిద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు, గురుకుల ప్రిన్సిపల్ సంగీత, స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి



*దమ్మపేట రూరల్ ఆగస్టు 12 ప్రభాతవార్త*

:మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె .బ్రహ్మాచారి అన్నారు. మందలపల్లి సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక సంఘం సిఐటియు మండల మహాసభ సత్యవతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ పది నెలల గుడ్ల బిల్లులు, ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను అంగన్ వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ రకాలుగా ప్రజలకు చేరువ చేస్తున్నారన్నారు. మార్కెట్లో పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న టీమ్ వర్కర్లను ఆదుకునేది పోయి తమ హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసు నిర్బంధం చేయడం సరికాదన్నారు. పాఠశాలలో తెరిచిన నాటినుండి మధ్యాహ్నం భోజన కార్మికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారని కానీ వారి సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. రేవంత్ సర్కార్ ,బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోదని ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందన్నారు. ప్రజా పోరాటాలను పోలీసులు అరెస్టులతో ఆపలేరని స్పష్టం చేశారు .కార్మికులకు దక్కవలసిన హామీలు ప్రభుత్వం నెరవేర్చే వరకు ఉద్యమాలు ఆగవు అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, మండల నాయకులు కొప్పుల శ్రీను, రఘు, ఈశ్వరమ్మ, ఆమని, కృష్ణవేణి, వెంకటమ్మ, జయ, రైతు సంఘం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ**

*దమ్మపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల పరిధిలోని నాచారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయనందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మలనాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా నందమూరిరామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దెందులూరు శాసనసభ్యుడు చింతమనేనిప్రభాకర్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటివెంకటేశ్వర్లు, జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథంతదితరులు



పాల్గొన్నారు. కాగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం తుమ్మలమాట్లాడుతూ ఎన్టిఆర్ మహానుభావుడని తెలుగు ప్రజల గుండెల్లో



ఆయనచిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘఅధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, జిల్లా పార్టీ నాయకులు కనగాలసాంబశివరావు, తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్,తెలుగుదేశం పార్టీ నాయకులు వనమా వాసు,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీఇంచార్జ్ కట్రం స్వామి దొర, సొసైటీ చైర్మన్ వెల్లిన రాఘవరావు, సొసైటీవైస్ చైర్మన్ కట్టం



ఎర్రప్ప, ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుఎండి వలీపాషా, చెన్నయ్య, వారాది సత్యనారాయణ, పానుగంటి రామారావు, నాచారంగ్రామ పార్టీ నాయకులు రాయల సూరిబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీకార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మంగళవారంరాత్రి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామానికిచెందిన ధరావత్ చంద్రావతి!!బాలాజీ దంపతుల పూరి గుడిసె ప్రమాదవశ ాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లోనుండి కుటుంభీకులు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. దీంతో ఇంట్లో గృహోపకరణాలుకాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంతో దాదాపు రూ.3లక్షల మేర ఆస్తినష్టంసంభవించినట్లు తెలుస్తోంది.

# విద్యుత్ ప్రమాద మృతులకు నష్టపరిహారం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ఉత్తర విద్యుత్‌శాఖ అశ్వారావుపేట సబ్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం నష్టపరిహారంఅందజేశారు. అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందినపసుపులేటి చిన్న పోలయ్య, దమ్మపేట మండలంకి చెందిన చిట్టెటి సూర్యచంద్రంలుగత ఏడాది పామాయిల్ తోటలో గెలలు కోస్తూ ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలిమరణించారు. వారి కుటుంబానికి తెలంగాణా ఉత్తర విద్యుత్ సంస్థ ద్వారాఒక్కొక్కరికి రూ.5లక్షలు మంజూరి కాగా మొత్తం రూ.10లక్షల విలువ చేసేచెక్కులను నష్ట పరిహారంగా అందచేయటం



జరిగిందని ఎడిఇ బి వెంకటరత్నంతెలిపారు. ఇదే మాదిరి గత ఏడాది ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 4 కుటుంబాలకు రూ.20లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యుత్‌వినియోగదారులు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని ఆయన కొన్ని ముఖ్యమైనసూచనలు చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిధిలో పామాయిల్‌తోటలలో గెలలు కోసేటప్పుడు విద్యుత్ లైన్‌లు ఉన్నచోట జాగ్రత్తగాఉండాలని, నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన విద్యుత్ పరికరాలనేవినియోగించాలని, ఉతికిన బట్టలు అరబెట్టుకోడానికి ఐరన్ తీగకి బదులుగ్గానెలాన్ దారం ను వాడుకోవాలని, రైతుల స్టార్టర్స్, మోటార్ పంపుసెట్‌లకుఎర్తింగ్ చేసుకోవాలని, పశువుల్ని లైన్స్ కింద, ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరలో ఉంచకూడదని,



ఎక్కడైనా విద్యుత్ లైన్స్ తెగిపడిన, కరెంట్‌స్తంభాలు విరిగిపడినట్లు గుర్తించినా వెంటనే విద్యుత్ సిబ్బందికి గాని,తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి కాల్ చేయాలనిఅన్నారు. తద్వారా వినియోగదారులు ప్రమాద రహిత విద్యుత్ ను పొందాలనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఏఈ జి రవి, దమ్మపేట ఏఈ సాయికిరణ్, సబ్ ఇంజనీర్లు కే విజయ్ క్రిష్ణ, ఎం శివ శంకర్, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు

## పట్టించుకోని పంచాయతీలు

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త*

పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారం తొలగించకపోవడంతో పంచాయతీ పరిధిలోని రెండు గ్రామాల్లో పారిశుధ్యం జరగక ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. గ్రామపంచాయతీ పరిధిలో రెండు గ్రామాలను పరిశీలిస్తే పడకేసిన పారిశుధ్యనికి స్పష్టంగా కనబడుతుంది. ఆ గ్రామాల్లో డ్రైనేజీ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు డ్రైనేజీ లోని నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ మూడు నెలలుగా తిరగటం లేదని స్థానికులు తెలుపుతున్నారు. పంచాయతీ పర్యవేక్షణ అధ్వాన్నంగా ఉందనడానికి నిదర్శనం పంతులు నాయక్ తండ. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పంతులు నాయక్ తండ తొడిదలగూడెం గ్రామాల్లో గత కొన్ని రోజులుగా డ్రైన్లు శుభ్రం చేయకపోవడంతో పాటు రహదారి మార్గాలపై చెత్తాచెదారం తొలగించకపోవడంతో గ్రామస్తులు



నానా ఇబ్బందులు పడుతున్నారు. పంతులు నాయక్ తండ గ్రామంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో నేడు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతున్నాయి. 2023 24 డి ఎంఎఫ్టి నిధులు మూడు లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేశారు. గత పది రోజులుగా వర్షాలు తీవ్రంగా ఉండటంతో తరచుగా వరద నీరు మురికి నీరు ప్రధాన రహదారి మార్గంపైనే నిలుస్తున్నాయి ప్రధాన రహదారి మార్గం పక్కన డ్రైనేజీల ఎత్తుగా ఉండటంతో రహదారి మార్గం పైనే వరద నీరు నిలుస్తుంది. ఇదే క్రమంలో డ్రైనేజీలు నిర్మాణాలు సక్రమంగా లేకపోవడంతో మురికి నీరు నిల్వ ఉంటుంది. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన పంచాయతీ ట్రాక్టర్ మూడు నెలలుగా పని చేయకపోవడంతో రహదారుల ప్రక్కనే పారిశుధ్యం కనబడుతుంది. ఇండ్ల ముందు చెత్తాచెదారంతో నిండిన గోన సంచులు దర్శనమిస్తాయి. ఇకపోతే తొడిదిలగూడెం గ్రామపంచాయతీ ఎదురుగానే డ్రైనేజీ మట్టితో పూడి పోవడంతో రహదారిపైనే మురికి నీరు ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి వర్షాకాలంలో కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ స్పందించి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారం తొలగించడంతోపాటు డ్రైనేజీలో మురికి నీరు తొలగించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి గౌతమిని వివరణ అడగ్గా ఇటీవలే ట్రాక్టర్ మరమ్మతులు చేయించామని వారం రోజులుగా తొడితలగూడెం అలుగు వద్ద ట్రాక్టర్ ఉంచామన్నారు. డ్రైనేజీ విషయమై మండల అధికారులకు తెలియజేసినట్టు తెలిపారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

*కొణిజర్ల ఆగస్టు 12 ప్రభాత వార్త :*

మండల కేంద్రం కొణిజర్లలో ఆయా గ్రామాల రైతులు, యూరియా కోసం మంగళ3వారం సొసైటీ కార్యాలయం, జాతీయ రహదారికి అడ్డంగా రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా కోసం కొణిజర్ల సొసైటీ చుట్టూ తిరుగుతున్నా కూడా సంబందించిన అధికారులు రేపు,మాపోస్థాయ ని చెబుతూ మీనమేషాలు లెక్కపెడుతున్నారని, మరో ప్రక్క పంటలకు సరిపడా యూరియా అందక అవి ఆదిలోనే కునుకుపాట్లు పడుతూ ఎర్రబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అటు పొలానికి వెళ్తే దుఃఖం, ఇటు సొసైటీ, ఇతర డీలర్స్ వద్ద అందుబాటులో యూరియా లేక రోజుల తరబడి నిరాశతో చేసేది లేక రోడ్డెక్కి నిరసన



తెలపవలసిన దుస్థితి దాపరిచిందని ఆవేదన వ్యక్తం చేసినారు.ఇట్టి ధర్నా విషయం తెలుసుకున్న ఎస్ఐ జి సూరజ్, సంబంధిత వ్యవసాయ అధికారి బాలాజి రైతులతో మాట్లాడి సకాలంలో యూరియా అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో,ధర్నా విరామించడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా దేశానికి



అన్నం పెట్టే అన్నదాత తన జానెడు పొట్ట కోసం అరుగాలం చేయటోడ్చి చాకిరి చేసి పండిస్తేనే రైతు కడుపునిండే పరిస్థితి కరువు,కాగా అటువంటిది ఆకస్తా పంట పండకపొతే ఆ అన్నదాతల జీవనమే ప్రశ్నార్ధకంగా మారే దుస్థితి లేకపోలేదు. సంబందించిన వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

*కామేపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త:*

జాతీయ గ్రంథాలయ దినోత్సవంను కామేపల్లి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రంథాలయ దినోత్సవ విశిష్టతను పాఠకులు, చందాదారులు, గ్రామస్తు లకు వివరించారు.గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపిన భాండాగారం గ్రంథాలయం అన్నారు.పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టని మండల వ్యవసాయ శాఖ అధికారి,కామేపల్లి పంచాయతీ స్పెషలా ఫీసర్ బి.తారా దేవి అన్నారు.విజ్ఞానంతో పాటు వినోదమును పొందేందుకు గ్రంథాలయాలు వేదికలుగా నిలుస్తాయి అన్నారు.గ్రంథాల దినోత్సవం సందర్భంగా గ్రంథ పాలకురాలు లలిత కుమారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రంథాలయం ఆవరణలో లైబ్రేరియన్ లలిత కుమారి, ఏవో తారా దేవి, ప్రముఖ సామాజికవేత్త,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పో సి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు.మానవా ళి



మనుగడకు మొక్కలే మూలాధారం అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంను అందించి ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కొమ్మినేని భద్రయ్య,జర్పుల రమేష్, తులసి,మదార్,రుక్మిణి,రఘుపతి ు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త:*

ఆర్మీ జవాన్ అనిల్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా మాట్లాడి సంతోషంగా గడిపిన క్షణాలు మరిచిపోకముందే తాను పనిచేసే ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ జరిగిన ప్రమాదంలో మృతి చెందడం కుటుంబ సభ్యులు గ్రామస్తులను శోకసంద్రంలో ముంచింది. చిన్ననాటి నుండి సైనికుడిగా దేశ సేవకు అంకితం అవ్వాలని భావంతో భారత సైన్యంలో చేరి సేవలందిస్తున్న అనిల్ తన కలలు నెరవేరకముందే చిన్న వయసు లోనే మృతి చెందడం కుటుంబ సభ్యులను దుఃఖసాగరంలో ముంచింది. మృతి చెందిన ఆర్మీ జవాన్ అంత్యక్రియలు బుధవారం సింగరేణి మండలం సూర్య తండాలో జరగనున్నాయి. బానోతు అనిల్ (30)కాశ్మీర్ కాశ్మీర్ లోయ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ట్రక్కు సోమవారం ప్రమాదం జరగగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గస్తీ నిర్వహించే ప్రాంతానికి ఆర్మీ ట్రక్‌లో వెళ్తున్నారు. ప్రమాదావశాత్తు ట్రక్ లోయ లో పడిపోవటంతో అనిల్ గల్లంతు అయ్యాడు. ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతునికి భార్య రేణుక, 8 నెలల బాలుడు ఉన్నాడు. ఇటివల సెలువులపై సూర్యతండా వచ్చిన అనిల్ 20 రోజుల క్రితమే విధులలో చేరాడు. 10వ తేదిన తన పుట్టిన రోజు సందర్భంగా భార్య, ఇతర కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతూ అనందం గడిపాడు. అంతలోనే కుటుంబ సభ్యులు విషాధ వార్తవినాల్సి రావటంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు కలిచి వేస్తుంది.




## వర్షాకాలం లో వాహనదారులు జాగ్రత్త

*వైరా ఆగస్టు 12 ప్రభాత వార్త:*

వైరా వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అవుతుంటాయి.వైరా ఎస్సై పుష్పాల రామారావు వాహనదారులకు జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం కురిసేటప్పుడు వాహనాలపై వెళ్లేటప్పుడు చాలావరకు అదుపుతప్పి కింద పడి మృతి చెందిన వారు చాలామంది ఉన్నారు.వర్షం కురిసే సమయంలో అతివేగంగా వెళ్లడంతో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బస్సులు, కార్లు,ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షంలో తొందరగా గమ్యస్థానానికి వెళ్లడానికి స్పీడ్ గా వెళ్లిన వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురై అవకాశం ఉంది. దీనితోపాటు రోడ్డుపై గాని బురదలో కానీ బండ్లు స్కిడ్ కావడంతో పడిపోయి ప్రమాదానికి గురవుతారు రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిరుచి ఉన్నప్పుడు అందులో నుంచి వెళ్లటం మంచిది కాదు. వర్షాకాలంలో వాహనదారులు స్పీడుగా వెళ్ళవద్దు స్పీడ్ బ్రేకర్ల వద్ద సడన్ బ్రేకులు వేయడంతో వెనుక వచ్చేవారు అతిక స్పీడ్ లో ఉండటంతో వాహనం అదుపు చేయలేక వెళ్లి ఢీ కొట్టే ప్రమాదాలు జరుగుతాయి.జాగ్రత్త వహించాలి వాహనాలపై వెళ్లేవారు తమ వాహనాలు కండిషన్ చూసుకొని కార్లు,ఇతర వాహనాలు సీట్ బెల్ట్ తో పాటు హెల్మెంట్ తరించితగు జాగ్రత్తలు తీసుకోవాలి అని వైరా ఎస్సై పుష్పాల రామారావు వాహనదారులను కోరుతున్నారు..

## మొక్కల సంరక్షణ బాధ్యత కార్యదర్శులదే

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త*

పంచాయతీ పరిధిలోని మొక్కల సంరక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదేనని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు.మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీల్లో రహదారుల ప్రక్కన ఖాళీ స్థలాల్లో హరితహారం మొక్కలను నాటే కార్యక్రమాలను ప్రారంభించారు తొడిదలగూడెం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలను మంగళవారం ఆయన సందర్శించారు.ఖమ్మం నుండి ఇల్లందు వెళ్ళే మెయిన్ రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే విధంగా పనులను తక్షణమే ప్రారంభించాలని కార్యదర్శి లోకేశ్వరి ను అదేశించారు. నర్సరీలో ఏపుగా పెరిగి ఉన్న మొక్కల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు రహదారుల ప్రక్కన ఖాళీ ప్రదేశాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. అదేవిధంగా గేట్ కారేపల్లి మార్గంలో పంచాయతీ కార్యదర్శులు అనూష హెచ్ పార్వతీల ఆధ్వర్యంలో 300 మొక్కలు. నాటే కార్యక్రమం ప్రారంభించారు ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ 15 మంది సిబ్బందితో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ నరేందర్ రావు.ఏపీవో కోటేశ్వరరావు. కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్ ఈసంబద్రం నందరాం భూక్య గణేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలి.

*కారేపల్లి ప్రభాతవార్త*

విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ పి ఓ డబ్ల్యు నాయకురాలు వై జానకి అన్నారు. మంగళవారం పి.డి.ఎస్.యూ నిర్వహించిన సెమినార్ లో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చి 19 నెలలు కావస్తున్న తీరంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యంగా వహిస్తుందన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ ,స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎనిమిది వేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ను స్కాలర్షిప్ లను ఎటువంటి షరతులు లేకుండా బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలల్లో రోజుకొక ఫుడ్ పాయిజనింగ్ ఘటనలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.హాస్టల్స్ గురుకులాలకు విద్యార్థులకు నాణ్యమైన వసతి భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందన్నారు దీంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వేల కోట్ల రూపాయలను ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్నారన్నారు. ఒకవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇంకోవైపు ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# శభాష్.. కమిషనర్

**- పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి...**

**సత్తుపల్లి ఆగస్టు 12 (ప్రభాతవార్త :**

సహజంగా మున్సిపల్ కమిషనర్ అంటే ఏసీ గదులకు పరిమితమై గదివదిలిపెట్టకుండా గదుల్లో ఉండే ఆదేశాలు జారీ చేస్తుంటారు అనే నానుడి. కానీ ఈ మున్సిపల్ కమిషనర్ మాత్రం తెల్లవారితే చాలు వీధిలోకి వెళ్లి పారిశుద్ధ్య కార్యక్రమాలు స్వయంగా దగ్గరుండి పరిశీలించడం ఎక్కడైనా చెత్తాచెదారం కనపడితే పారిశుద్ధ్య కార్మికులను అప్రమత్తం చేయటం జరుగుతుంది. మున్సిపల్ కమిషనర్ గా కే నరసింహం విధుల్లో చేరిన దగ్గర్నుంచి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. వీధులన్నీ చెత్తాచెదారంతో అశుభ్రతగా ఉంటే ప్రస్తుత వర్షాకాలం సీజన్లో దోమలు చేరి వాటి ద్వారా ప్రజలకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్న దృష్ట్యా ముందు జాగ్రత్తగా కమిషనర్ వీధులన్నీ శుభ్రం చేయించే పనుల్లో నడుం బిగించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ, కార్మికులకు తగు సూచనలు ఇస్తున్నారు. కృషి బైపాస్ రోడ్డులో



మంగళవారం ఉదయం పారిశుద్ధ్య కార్యక్రమాలను దగ్గరుండి స్వయంగా డ్రైనేజీలలో పేరుకుపోయిన మట్టిని తీసివేయాలని, డ్రైనేజీ గోడలకు అనుకుని ఉన్న మొక్కలు చెట్లు గా పెరగకముందే వాటిని వేర్లతో సహా తొలగించాలని అప్పుడే దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, దీని కొరకు కార్మికులంతా అంకిత భావంతో పనిచేయాలని కమిషనర్ సూచనలు చేశారు. ఒక ప్రధాన అధికారి కార్యాలయ గదులకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజల్లోకి వచ్చి కూడా పనులు నిర్వహిస్తుండడం చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేసి కమిషనర్ నరసింహను అభినందించారు.




## గ్రంధాలయంకు పుస్తకాలు అందించిన.. ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఆగస్టు 12 (ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ పక్కనే మెయిన్ రోడ్డు లో ఉన్న ఎంపీ బండి పార్థసార రెడ్డి గ్రంథాలయం కు ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంతో విలువైన విజ్ఞానదాయకమైన పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు గ్రంథ పాలకుడు మల్లికార్జున కు మంగళవారం అందజేశారు. గ్రంధాలయంకు ఆశ స్వచ్ఛంద సంస్థ అందించిన పుస్తకాల్లో డిస్టిక్ సెలక్షన్ కమిటీ( డీఎస్సీ ) సివిల్స్, బీఈడీ, తదితర ఎంతో విలువైన విజ్ఞాన దాయకమైనటువంటి పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థుల కు విజ్ఞాన పరమైన రీడింగ్ బుక్స్ ను అందించడం జరిగింది. నేటి పోటీ యుగములో ఈ విలువైనటువంటి ఈ పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులు చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఎమ్మెల్యే దంపతులు విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగులను కోరారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు గాది చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజీ విద్యార్థినలకు పుస్తకాలు పంపిణీ..

**- పుస్తకాలు అందించిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు 12 (ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలకు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ, కాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో పుస్తకాలు ఉచితంగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు చేతుల మీదగా నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు అందజేయడం



జరిగింది. అనంతరం ఇటీవల నర్సింగ్ కోర్స్ పరీక్ష ఫలితాలులో 94 సాధించిన సందర్భంగా నర్సింగ్ విద్యార్థినిలను నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే దంపతులు అభినందించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన సందర్భంగా నర్సింగ్ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ కాలనీ నుంచి నర్సింగ్ కళాశాల వరకు నూతనంగా నిర్మిస్తున్న వరద కాలువ డ్రైనేజీని ఎమ్మెల్యే దంపతులు పరిశీలించారు. ఈ కాలనీలో ఇటీవల మృతి చెందిన పాలకుర్తి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే దంపతులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ తోట సుజలా రాణి, గ్రామ కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు, నరుకుల్ల రవి, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో తీవ్రమైన యూరియా కొరత

**- యూరియా కొరత లేదు అంటూ అధికారుల ప్రకటనలు**

**- యూరియా కొరత మీద పెదవి విప్పని ప్రతిపక్ష పార్టీలు**

**- దిక్కుతోచని స్థితిలో మండల రైతాంగం**

**పెనుబల్లి, ఆగస్టు,12 (ప్రభాతవార్త :** పెనుబల్లి మండలం లో యూరియా కొత్త తీవ్రంగా రైతులను వేధిస్తుంది. మండల పరిధిలో వేలాది ఎకరాల్లో వరి నాట్లు పూర్తయి నెల పూర్తవుతుండటంతో వరి రైతులకే కాకుండా మామిడి కాయలు ఫామ్ పత్తి మిర్చి రైతాంగానికి ఏరియా అవసరం ఉండగా మండల పరిధిలోని పెనుబల్లి, పాత కార్రై గూడెం సొసైటీలకు రెండు రోజులకు ఒకసారి కేవలం 300 బ్యాగులు యూరియా రావడంతో ఆయా సహకార సంఘాల వద్ద యూరియా ఇచ్చే రోజు ఉదయం నుండి క్యూ లైనలు కడుతున్నారు. క్యూ లైన్ లో ఉన్నప్పటికీ రైతులందరికీ యూరియా అందుతుందని నమ్మకం లేదు.ప్రభుత్వ యంత్రాంగం మాత్రం మండలంలో యూరియా కొరత లేదు, రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉందంటూ ప్రకటనలు చేస్తున్నారు. పాత కారాయి గూడెం సహకార సంఘం పరిధిలోని రైతాంగం గడిచిన శుక్రవారం నాడు వీడియో కోసం ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ సహకార సంఘం వద్ద సీరియల్ లో పెడితే నేటికీ వారికి యూరియా కట్టలు అందలేదు.దీన్నిబట్టి మండలంలో రైతాంగానికి యురియా ఎంత అవసరం ఉంది యూరియా కొరత ఎంత తీవ్రంగా ఉందనేది మనం అంచనా వేయవచ్చు. దీనికి తోడు అనేకమంది దళారీలు ఇదే అదునుగా భావించి సహకార సంఘాల వద్ద యూరియా కట్టలను తీసుకువెళ్లి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నట్టు రైతాంగం చెప్పుకుంటున్నారు. అంతేకాకుండా యూరియా కోసం సహకార సంఘాల పరిసర గ్రామాల నుండి వచ్చే రైతాంగానికి సరిగా కట్టలు అందటం లేదంటూ, సహకార సంఘాల సమీపంలో ఉన్న రైతులు మాత్రం పలుమార్లు పూరి అని తీసుకువెళ్లి నిల్వ ఉంచుకుంటున్నారు అంటూ రైతులు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో నరక పంటలకు సైతం అధిక మొత్తంలో ఏరియా అవసరమున్న సంగతి అధికార యంత్రాంగం గుర్తించకపోవడం హాస్యాస్పదం. వర్షాకాలంలో యూరియా అవసరం కేవలం వరి రైతాంగానికే కాక మామిడి తోటలు రైతులకు, ఆయిల్ ఫామ్, రైతులకు పత్తి రైతులకు ఇలా అనేక వర్షాధార పంటలను సాగు చేసే రైతాంగానికి యూరియా అవసరమవుతుంది. కానీ రైతులకు తగిన యూరియా దొరకడం లేదు.మండలంలో వరి సాగు చేసే విస్తీర్ణం ఎంత దానికి అవసరమైన యూరియా ఎంత, గత సీజన్లో యూరియా అవసరాలను బట్టి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన అధికార యంత్రాంగం ప్రభుత్వం నుండి అరకొరగా యూరియా దిగుమతి అవుతుండటంతో చేసేదేమీ లేక చోద్యం చూస్తున్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వంలో ప్రధాన శాఖల్లో ప్రధానంగా వ్యవసాయ శాఖ మంత్రి కూడా మన జిల్లా మన ప్రాంతానికి చెందిన వారు అయి ఉండి కూడా మండలంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తూ ఉండటం పట్ల రైతులు ఆశ్చర్యపోతున్నారు.మండల రైతాంగం యూరియా కోసం నానా ఇబ్బందులకు గురవుతున్నా అటు అధికార పక్షం కానీ,ఇటు ప్రతిపక్షం కానీ పెదవి విప్పక పోవడం పట్ల రైతులు రాజకీయ నాయకుల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.మండల రైతాంగానికి అవసరమైన యూరియా నిల్వలను అందుబాటులో ఉంచాలని రైతాంగం నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## లైఫ్ కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన.. మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే...



**సత్తుపల్లి ఆగస్టు 12 (ప్రభాతవార్త :** సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ ఓల్డ్ కిడ్స్ కేర్ హాస్పిటల్ నందు షేక్ ఖాసీం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ నుతెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు మంగళవారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్లోని సామాగ్రిని పరికరాలను మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే, పరిశీలించి ఖాసింతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు,కమల్ భాష మానుకోట ప్రసాద్, హాస్పటల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కల్లూరు, ఆగస్టు 12, (ప్రభాతవార్త:** కల్లూరు నూతన మున్సిపాలిటీ కార్మిక సంఘం ఏఐటియుసి కమిటీని మంగళవారం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వేము రాంబాబు, అధ్యక్షులుగా ఊడలకృష్ణ, ఉపాధ్యక్షులుగా గొల్లమందల యశోద, వజ్రేమ్మ ప్రధాన కార్యదర్శిగా, చింతపల్లి శ్రీను కార్యదర్శిగా, కోశాధికారిగా కంభంపాటి ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా సుధాకర్, ప్రవీణ్ ,అంజలి, మరియమ్మ, రాంబాబు మరో 9 మంది తోపాటు సలహాదారునిగా దామాల దయాకర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అధ్యక్ష కార్యదర్శులు ప్రధాన కమిటీ తెలిపారు.

# ఘనంగా బిజేపి ఆధ్వర్యంలో ఘర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ

నేలకొండపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని దేశ సమైక్యత, సమగ్రత కోరుతూ మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి నందు ఘర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) యాత్ర మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజేపి జిందాబాద్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిల్లాలి, జై జవాన్, జై కిసాన్ అంటూ వారు నినాదాలు చేస్తూ జాతీయ జండాలు చేతబట్టి మోటార్ బైకులతో గ్రామ వీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం, స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు జరిగిన సభలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు



తోడవడంతో ఆపరేషన్ సింధూర గొప్ప విజయం సాధించిందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కొత్త సుసంపన్న బలమైన, ఆత్మ నిర్భర్ భారత్ కు ఇది నిదర్శనమని ఆయన చెప్పారు. ప్రతి పౌరుడికి గర్వకారణం ఆపరేషన్ సింధు అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించారని ఆయన చెప్పారు. ఘర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాకం వైభవాన్ని ఇనుమడింప చేసే ఒక ప్రత్యేక పండుగని అన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని ఆయన చెప్పారు. కేంద్రం బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ఆపరేషన్ సింధూర్ సాధించిన విజయాలను ఆయన ప్రజలకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ,బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ .షరీఫుద్దీన్, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల బిజేపి నాయకులు పురాణం దివాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, గేల్లా చక్రపాణి, పి.శేషగిరి, కంటే లక్ష్మీ నారాయణ, కట్ల అప్పారావు, ఉదయ్, ఎలిగేటి గిరి, గేల్లా నాగసాయి, గుండెపోగు క్రాంతి, పిట్టల సూరిబాబు, మన్నే రాధాకృష్ణ, కళ్యాణపు నాగేశ్వరరావు, మూడు రమేష్, ఎలిగేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఏదులాపురం మున్సిపాలిటీ (ప్రభాత వార్త) : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన రామిశెట్టి అచ్చమ్మకు మంజూరైన రూ. 25 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. సదరు లబ్ధిదారురాలు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, దండి రంగారావు, వెంపటి రాము, బుద్ది రాధాకృష్ణ ,నాగేశ్వరరావు, వీర నాగులు , తమ్మినబోయిన కర్ణ, నలబోలు ఉపేందర్ రెడ్డి , యువజన సంఘం నాయకులు మిరియాల నరున్ తేజ్, అక్కినపల్లి దేవయ్య మేళ్లచెరువు నరేష్ , బుద్ధి అప్పారావు, చింతల ఉదయ్ , చింతల బన్నీ, అనీల్, మహిళా సమాఖ్య సభ్యులు కొత్త రమాదేవి, ఎర్రబాటి మమత, అక్కినపల్లి మమత , నలబోలు అనిత, బుద్ది అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి..!

**గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పేరుకుపోయిన చెత్త...**

**చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్న గ్రామ ప్రజలు.!**

తిరుమలాయపాలెం, ఆగస్టు 12(ప్రభాత వార్త) మండలంలోని బచ్చోడు తండా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించడం లేదు. ఇష్టం వచ్చిన సమయానికి గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావడం, ఇష్టం వచ్చిన సమయానికి ఇంటికి వెళ్లడం కనీసం 2 గంటలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిబంధనలు సైతం పాటించకుండా ప్రతి నెల నెల వేళల్లో జీతాలు పొందుతూ,ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్వయాన పంచాయతీ కార్యాలయంలో డంపింగ్ యార్డ్ ను తలపించేలా చెత్త ఉండటం కార్యదర్శి ఏ విధంగా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చని ప్రజలు తెలుపుతున్నారు. అంతేకాకుండా కార్యదర్శి విధులకు సమయానికి రాకపోవడం వలన గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయిందని తెలుపుతున్నారు. అసలే వర్షాకాలంలో, దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మరియు ఇతర జ్వరం, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్లు సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నపటికీ పంచాయతీ కార్యదర్శి గ్రామాలకు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు



వెళతారో తెలియదని, వారికి సమయ పాలన లేదని, గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని బచ్చోడు తండా గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు లో నిర్లక్ష్యం సహించేది లేదు


నేలకొండపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :



అవెన్యూ ప్లాంటేషన్ పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డి.ఆర్.డి.ఓ అడిషనల్ పిడి శిరిష హెచ్చరించారు. మంగళవారం రాజేశ్వరపురం, అమ్మగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ పిడి శిరిష మాట్లాడుతూ జిల్లా లోని అన్ని పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా మొక్కలు నాటే విధంగా కార్యచరణను రూపొందిస్తున్నట్లు ఆమె చెప్పారు. అదే విధంగా ప్రతీ పంచాయతీ పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని ఆమె చెప్పారు. ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాదిరిగా రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని ఆమె చెప్పారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ప్రతీ మొక్క కు లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాను ఆదర్శంగా ఉండేలా మొక్కల పెంపకం చేపట్టాలని చెప్పారు. ప్రతీ పంచాయతీకి ఇచ్చిన లక్ష్యం ను నెరవేర్చాలన్నారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని రక్షించేందుకు వెంటనే కంచె ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. నేలకొండపల్లి మండలం కు ఇచ్చిన టార్గెట్ 70 వేల మొక్కలను నాటాలని చెప్పారు. వాటిలో 15 వేలు అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు, 7,100 మొక్కలు రీప్లేస్మెంట్ మొక్కలను నాటాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అవెన్యూ ప్లాంటేషన్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ జీ. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపేందర్ కు ఉత్తమ విద్యాసేవా పురస్కారం

కూసుమంచి, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :



ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన బుర్ర ఉపేందర్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు లోని కార్ప్స్ (కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) ఎన్జీవోస్ ఆధ్వర్యంలో బాల బాట ప్రోగ్రాం లో భాగంగా ఉత్తమవిద్యా సేవా పురస్కారం లభించింది. ఆర్గనైజేషన్ ఛైర్మన్ అండ్ ఫౌండర్ డా ఖిస్వర్ణలత చేతుల మీదుగా మంగళవారం గుంటూరు లోని ఆర్బాల్డ్ పాల్స్ ఆడిటోరియం జరిగిన కార్యక్రమంలో విద్యా సేవా రంగంలో ఉపేందర్ అవార్డును అందుకోవటం జరిగింది. ఆర్గనైజేషన్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈ అవార్డ్ వరించింది. ఉపేందర్ ను కార్ప్స్ సంస్థ డైరెక్టర్ మేరీ, డిప్యూటీ డైరెక్టర్ బేబీ, ఏరియా కో ఆర్డినేటర్ బాబూరావు, పలువురు శాలువాతో సన్మానించారు. ఉపేందర్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్స్, నందు చేర్పించినందుకుగాను కార్ప్స్ ఆర్గనైజేషన్ వారి చేతుల మీదుగా ఉత్తమ విద్యాసేవ పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు అలుగు దగ్గర సెల్ఫీలు నిషేధం..

కూసుమంచి, ఆగస్టు12 (ప్రభాతవార్త) :





పాలేరు జలాశయం వద్ద సెల్ఫీలు నిషేధించబడినాయని కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో ఔత్సాహికులు, ఆకతాయిల సెల్ఫీల సందడి ఊపందుకుందని, ఈ సందడిలో అనుకోని ప్రమాదాలకు అవకాశం ఉన్నందున ప్రయాణికుల, సందర్శకుల ప్రాణాలకు ముప్పువాటిల్లకుండా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఆంక్షలు విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులు, ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజులు పాలేరు జలాశయాన్ని సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం దాటి పోవడంతో 24 ఆటోమేటిక్ గేట్లు తెరుచుకొని అలుగు పారుతుంది. దృశ్యాలను అక్కడికి వచ్చిన కొందరు సెల్ఫీలు దిగుతున్నారు. సెల్ఫీల దిగుతూ తమ ప్రాణాలు పోగొట్టుకోవద్దని పాలేరు జలాశయం అలుగు ప్రాంతం అలుగు పారే ప్రాంతాల్లో ప్రమాదకర స్థలాలలో సెల్ఫీలు నిషేధించడం జరిగిందని, అతిక్రమించినవో చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## మత్తడి దుంకుతున్న చెరువులు, కుంటలు

కూసుమంచి, ఆగస్టు12 (ప్రభాతవార్త) :

పాలేరు జలాశయం మత్తడి దుంకుతుంది. సోమవారం రాత్రి అతి భారీ వర్షం కురవడంతో చుట్టుపక్కల చెరువులు, కుంటలు నిండడంతో పాలేరు జలాశయానికి వరద పోటెత్తింది. దీంతో 22.5 అడుగులు ఉన్నజలాశయం నీటి మట్టం పూర్తిస్థాయిలో నిండటంతో మత్తడి పారుతుంది. అదేవిధంగా కూసుమంచి గంగదేవిచెరువు, జీళ్లచెరువు చెరువు, చేగొమ్మ, నర్సింహులగూడెం, తురకగూడెం, తదితర చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టం చేరడంతో వరద పరవళ్ల తొక్కుతూ పాలేరు జలాశయానికి చేరింది. దీంతో పాలేరు చెరువు మత్తడి పోస్తుంది.





## వరిపొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

కూసుమంచి, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నేలపట్ల, తురకగూడెం, కూసుమంచి, నర్సింహులగూడెం, జీళ్లచెరువు గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న, నీటి ముంపునకు గురైన వరి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట వివరాలను తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 600 నుండి 700 ఎకరాల్లో వరి, ప్రత్తి ముంపునకు గురైనట్లు ప్రాథమిక అంచనా వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓ రవీందర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆఫ్ టైప్ మొక్కల పామాయిల్ తోట తీసివేత





**మూడేళ్లయిన కాపునకు రాని మొక్కలు**

**రూ౹౦ లక్షలు హెచ్చించిన ఫలితం శూన్యం**

**పట్టించుకోని ఆయిల్ ఫెడ్, పాలకులు**

**వేంసూర్ ఆగస్టు 12 ప్రభాతవార్త**

పామాయిల్ తోటల్లో ఆఫ్ టైప్ మొక్కల సమస్య రైతులను పట్టిపీడిస్తోంది, గత కొంతకాలంగా ఈ ఆఫ్ టైప్ మొక్కల సమస్య తీవ్ర రూపం దాల్చు తున్న పాలకుల గాని, ఆయిల్ ఫెడ్ అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చేసేది లేక ఓ రైతు ఏకంగా పామాయిల్ మొక్కలకు జెసిబి సహాయంతో పీకటానికి శ్రీకారం చుట్టారు. పామాయిల్ తోట సాగు చేసి మూడేళ్ల దాటిన గెలలు రాకపోయేటప్పటికి సంబంధిత ఆయిల్ ఫెడ్ అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయేటప్పటికి చేసేది లేక బాధిత రైతు జెసిబి సహాయంతో సాగు చేసిన తోటలోని మొత్తం పామాయిల్ మొక్కలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకెళ్తే ఏం సూర్ మండలం ఎర్ర సాని బంజర గ్రామానికి చెందిన కొప్పుల శ్రీదేవి ఆరెకరాల విస్తీర్ణంలో 384 పామాయిల్ మొక్కలు సాగు చేసి 40 నెలలు పూర్తి అయినప్పటికీ 90 శాతం మొక్కలకు గెలలు రాకపోయేటప్పటికి అనుమానం వచ్చి సంబంధిత ఆయిల్ ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరో పట్టించుకోకపోయేటప్పటికి మంగళవారం జెసిబి సహాయంతో తోటలోని మొక్కలు అన్నీ తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయమై ప్రభాతవార్త రైతును అడగా తాను ఆ రెకరాల విస్తీర్ణంలో సాగు చేసిన ఈ పామాయిల్ తోటకు ఇప్పటివరకు పది లక్షల రూపాయలు ఖర్చు చేశానని ఇంత ఖర్చు పెట్టినా మొక్కలకు గెలలు కాపు రాకపోయేటప్పటికి చేసేదిలేక మొక్కలను తొలగించి వేరే పంట సాగు చేసుకుందామని నిర్ణయానికి వచ్చామని వారు తెలిపారు. లక్షలరూపాయలు హెచ్చించి ఈ మొక్కలు పెంచినప్పటికీ గెలలు కాపు రాకపోయేటప్పటికీ తాము ఈ మొక్కలు తీసుకొచ్చి మోసపోయామని సంబంధిత ఆయిల్ ఫెడ్ వారు మాకు జరిగిన నష్టాన్ని పరిశీలించి న్యాయం చేయాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.



## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

**- పీఎంశ్రీ పాఠశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**

ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ల్యాబ్లు బాగా ఉపయోగపడతాయని వీటిని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ కాలనీలో గల పియంశ్రీ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పీఎంశ్రీ పాఠశాలలో అమలు చేస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్లో భాగంగా పాల్వంచలోని పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ పరిశీలన చేశారు. ప్రధానంగా ఈ పాఠశాలలోని బాలికలు వేస్ట్ వాటర్ బాటిల్ అట్టముక్కలను ఉపయోగించి డిసి మోటార్ తో తయారుచేసిన వ్యాక్యూమ్ క్లీనర్ను పరిశీలించి ఆయన ప్రశంసించారు. లో కాస్ట్ మెటీరియల్ ఉపయోగించి ఇలాంటి అద్భుతమైన నూతన ఆవిష్కరణలకు నాందిపరికే విధంగా ఉంటాయని ఇలాంటి వాటిని విద్యార్థులతో ప్రోత్సహించి చేయించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉన్నదని అన్నారు. ఇలాంటి లేబుల్ల ల్యాబ్ లను సద్వినియోగం చేసుకొని మరిన్ని నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అకాడమీ మోనిటరింగ్ అధికారి నాగరాజు శేఖర్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**



పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్‌వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం అందంగా, ఆహ్లాదకరంగా మారేందుకు చుట్టూ నీడనిచ్చే పెద్ద చెట్లు, వెదురు మొక్కలు నాటడంతో పాటు పండ్ల చెట్లు, ఔషధ మొక్కలను ప్రణాళికబద్ధంగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలు విద్యార్థుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యర్థ పదార్థాల సమర్థమైన నిర్వహణ కోసం కంపోస్ట్ పిట్స్ నిర్మాణం, చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ సహకారంతో ఇప్పటికే చెత్త బుట్టలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి పెరుగుదల కోసం నిరంతర పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ విభాగం మరియు సివిల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నవభారత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**

జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మతో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ, ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 7 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని, సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి. గిరిజన మరియు గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు మరియు వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ మరియు అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అధికారులు

**సత్తుపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త**



సింగరేణి అధికారుల సంఘం పిలుపుమేరకు సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సీ.ఎం.ఓ.ఏ.ఐ కొత్తగూడెం ఏరియా జాయింట్ సెక్రటరీ ఆలుగోలు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల వేతనాల్లో భాగమైన పిఆర్పి చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సింగరేణి అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ మంగళవారం విధులకు హాజరయ్యారు. సింగరేణిలో అధికారుల పలు సమస్యలు ముఖ్యంగా ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జెస్ , ఐఐటి , ఐఐఎం ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపు దీర్ఘకాలిక పదోన్నతులు ఇతర సమస్యలు పరిష్కరించాలని సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో అధికారులు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీ.ఎం.ఓ.ఏ.ఐ నాయకులు , సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి అధికారులు పాల్గొన్నారు.

# యాదవ రెజింగ్ లా రాజ్ కలశ యాత్రను జయప్రదం చేయండి

## మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి,ఆగష్టు 12 ప్రభాత వార్త:*

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ఈనెల 13న ఖమ్మం జిల్లాలోకి చేరు కుంటుందని,14న ఎన్టీఆర్ సర్కిల్ ఖమ్మం నుండి యాత్ర బయలుదేరుతుందని పెద్ద ఎత్తున యాదవులు ఈ కార్యక్ర మంలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో మంగళవారం జరిగిన మండల యాదవ నా యకుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ రెజింగ్ లా కలశ యాత్ర 13న సూర్యాపేట నుం డి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుం దని,నాయకన్ గూడెం,కూసు మంచి, తల్లంపాడు మీదుగా ఖమ్మం చేరుకుని, ఖమ్మంలో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టి, 14న ఎన్టీఆర్ సర్కిల్ నుండి రఘునాథపాలెం మండలం బల్లేపల్లి, మంచుకొండ, బూడిదంపాడు, కామేపల్లి మండలం పండితాపురం, ముచ్చర్ల క్రాస్ రోడ్డు,



కొత్త లింగాల ,గోవింద్రాల,పొన్నెకల్లు మీదుగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ కు చేరుకుంటుం దని రూట్ మ్యాప్ ను వివరిం చారు.ఈ యాత్ర కార్యక్రమం లో మండలాల నుండి పెద్ద ఎత్తున యాదవులు కోలాట నృత్యాలతో, మన సంస్కృతి సాంప్రదాయాన్ని చాటుకుం టూ యాత్రలో పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ కోరారు. దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలు బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవుల ను,యాదవుల త్యాగాలను, బలిదానాలను విస్మరిస్తున్నా యని, దానిలో భాగంగా 1962 65 వరకు జరిగిన భారత్ చైనా యుద్ధంలో అహీర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) తరపున యాదవులు పాల్గొని చైనా వారిని దీటుగా ఎదుర్కొని, భారత భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకోవడం జరిగిందని, ఈ యుద్ధంలో 114 మంది యాదవులు ప్రాణత్యాగం చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపు లేకుండా, అంతేకాకుండా ఆ రెజిమెంట్ ను రద్దు చేయడం జరిగిందని, దీనికి నిరసనగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నా నుండి భారీ ఎత్తున అన్ని రాష్ట్రాల గుండా లక్ష కిలోమీటర్లు యాత్ర కార్యక్రమం నిర్వహించబడిందని, దీనివలన అన్ని రాష్ట్రాలలోని యాదవులు చైతన్యం కూడా జరుగుతుందని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కామేపల్లి మండల యాదవ సంఘం నాయకులు జక్కుల బ్రహ్మయ్య, మంద నాగేశ్వరరావు, మేకల అశోక్, ఎర్రగడ్డ చంద్రయ్య,చింతల వెంకయ్య, అరి పిన్ని అశో క్,మేకల మహేష్ బాబు,అరవ లాల్ కృష్ణ,అల్లిక బక్కయ్య, కేతబోయిన రాంబాబు,సత్తి వీరబాబు, చింతల చిన్న వెంకయ్య,అర్వ సత్యం,అర్వ బాబు,అర్వ సోమయ్య, కేతబోయిన వెంకటేశ్వర్లు, పొన్నేకల్ వెంకన్న, అర్వ నాగరాజు,కంపసాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుల తండా పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

*కామేపల్లి,ఆగష్టు 12 ప్రభాతవార్త:*



కామేపల్లి మండ లం టేకుల తండా జిపిఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ తనూష మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.ఆరోగ్యంగా ఉండా లంటే ఆటలు బాగా ఆడాలి, బలమైన ఆహారం తీసుకోవాలని కోరారు.ప్రతి రోజు స్నానం చేయాలని, ఉతికిన బట్టలు ధరించాలని, తరచుగా కాళ్లు చేతులు ము ఖం శుభ్రంగా కడుక్కుంటూ ఉండాలని కోరారు.ఇంట్లో వండిన ఆహారము వేడివేడిగా ఉన్నప్పుడే కడుపునిండా తినాలని,కిరాణా షాప్ లలో లభించే తినుబండరాలు బజార్లలో అమ్మే స్వీట్లు తినకూడదు అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ వీరన్న,సపావట్ కిషన్,హెల్త్ అసిస్టెంట్ జి. రాంబాబు,ఏఎన్ఎం ఎల్.చిన్ని,ఆశ వర్కర్ చంద్రి పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు :కోరం

*కామేపల్లి,ఆగష్టు 12 ప్రభాతవార్త :*

ప్రజా పాలన ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ పిలుపుని చ్చారు.కామేపల్లి మండలం ముచ్చర్ల లక్ష్మీ ్మ ఫంక్షన్ హాల్ మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా లబ్ధిదా రులకు పంపిణీ చేశారు.అనంతరం తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభ లో ప్రసంగించారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో గ్రా మ సీమల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నా మని అన్నారు.రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా ప్రజల ను మోసం చేసిందని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దోపిడీ చేసిందని ఆరోపించారు.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని దృష్టి లో



పెట్టుకొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హా మీని నెరవేరుస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల పంపి ణీ పండగలా జరుగుతుందని వెల్లడించారు. నిత్యం ప్రజల సమస్యలు,వారి అవసరాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పల్లె ప్రాంతాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎం పి ఓ పి. ప్రభాకర్ రెడ్డి,ఎస్సై బి.సాయికుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కొండా యిగూడెం సొసైటి చెర్మన్ డి.హనుమంతరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ,జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, తోటకూరి శివయ్య,మండల కాంగ్రెస్ నాయకు లు బానోత్ నరసింహ నాయక్,దేవండ్ల రామకృ ష్ణ, దొడ్ల వేణు,అనురాధ, చల్ల మల్లయ్య, వల్లభనేని అశోక్,మాజీ ఎంపీపీలు మాలోత్ సరి రామ్ నాయక్,జర్పుల లక్ష ్మణ్ నాయక్,గాదె రాంబాబు, రవి,వరి కొల్లు సైదులు,యల్లమద్ది నరసింహారావు,రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు కుమార్,అజ్మీర మంగీలాల్,అజ్మీర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.కాగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ అందజేసి ఆదుకోవాలని సమావేశం అనంతరం ముచ్చర్ల గ్రామానికి చెందిన చిల్లా కోటేశ్వరరావు,చిల్లా సురేష్, దేవుండ్ల సీతారా ములు తదితరులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విన్నవించారు.ఇల్లులు మంజూరు కాక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై దృష్టి సారించి ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు మొరపెట్టుకున్నారు.దీంతో ఎమ్మెల్యే స్పందించి ఇళ్లను మంజూరు చేసి ఆదుకోవడం జరుగుతుందని స్పష్టం చేయడం జరిగింది.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపట్ల శ్రద్ధవహించాలి

*జనగామ టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, అదేవిధంగా సైబర్ మోసాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి సూచించారు. జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీజేఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో మాదకద్రవ్యాలు, బెట్టింగ్ గేమ్స్, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, హ్యూమన్‌ట్రాఫికింగ్ తదితర వాటిపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీటీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేయాలని అవగాహన కల్పించారు. అనంతరం పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతీఒక్కరిని ఆలోచింప చేశాయి. అలాగే విద్యార్థులతో గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవులు, కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇన్‌చార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు,హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుల్ పూల్‌సింగ్, హోమ్ గార్డ్స్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, హైస్కూల్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచన.. ప్రజలు సురక్షితంగా ఉండాలి

**- అత్యవసరం ఐతేనే బయటకు రావాలి**

**- క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వచ్చే మూడు రోజులు వాతావరణశాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారా గ్రామస్థాయి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూచేసి పలు ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను అన్నిశాఖల అధికారులు తు.చా. తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ప్రతీశాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు.కాజ్‌వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కరెంట్ స్తంభాలవద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు.శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.అన్ని సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులపట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు.పొంగి పోర్లే వాగులవద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాలవల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబలకుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీశాఖ అధికారులు తమ పరిధిలోగల సిబ్బందితో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు.టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు.

# గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

**- రోడ్డుపై నాటువేసి నిరసన తెలిపిన సీపీఎం**

*బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

సంవత్సరాల తరబడి గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ నుండి కొడవటూరు కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లువేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బచ్చన్నపేట మండలకేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డుపట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఈ రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్దపెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాలలో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నిన్నటి రోజున వడ్లలోడుతో వెళుతున్న భారీవాహనం నడిరోడ్డుపై బోల్తా పడిందన్నారు.